9-10/2014 సెప్టెంబర్ -అక్టోబర్ - 2014/5

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : శ్రీ జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక

| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-9 |
| 3. సద్గురువు | 10-17 |
| 4. శ్రద్ధాంజలి | 18 |
| 5. ఫస్ట్ ఆరిజిన్ | 19-29 |
| 6. మిత్ర వాక్యములు | 30 |
| 7. మాస్టర్స్ బర్త్‌డే కాన్ఫరెన్స్ | 31 |
| 8. మా గురుదేవులు-మాస్టర్ జె.కె.యం. | 32-39 |
| 9. వరంగల్ - పిడుగురాళ్ళ | 40-41 |
| 10. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 42-49 |
| 11. సింబల్స్ ఎక్సప్లేషన్ | 50-55 |
| 12. గ్రంథ పరిచయం | 56-59 |
| 13. ప్రత్యేక సాధన దినములు | 60 |

## భృక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

| | |
|---|---|
| 2014వ సం॥నకు సభ్యత్వ చందా | - రూ.150/- |
| జీవిత సభ్యత్వ రుసుము | - రూ.1500/- |

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

**SBH A/C No:62203042790, J.Narayana Murthy**

**IFSC code No: SBHY0020815**

**లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది. లేనిచో ఎవరు జమచేసినది గమనించుట కష్టము.**

**ఎడిటర్**
**జె.నారాయణమూర్తి**

అడ్రస్ :
**J. Narayana Murthy, Cell: 98495 22671,**
**12-118, Janapadu Road, Piduguralla - 522 413,**
**Guntur Dist., A.P.**

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ చందా పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. మీ అడ్రస్ వద్ద 2013 అని ఉన్న మీరు రెన్యువల్ చేయనట్లే. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన మీకు వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. E-mail అడ్రసు ఉన్నవారు వారి mail అడ్రసును తెలిపిన వారికి E-mail ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

గత సంచిక తరువాయి ....

**30. Activity bore boring Arundhati speed.**
**Aura tendence all side branches horoscope**
**Limit unlimited origin truth howls working.**

**Activity**= ఇండివిడ్యువల్ యొక్క పనిచేయు చురుకు తనము

అరుంధతి నక్షత్రము కాస్మోస్ లో ఒక మెరిడియన్ స్థాయి. విశ్వమునకు సంబంధించినంతవరకు ఒక ముఖ్య కేంద్రము. దీని గుండానే మన ఉయ్ స్థాయి నుండి మన "మి" స్థాయిలు దిగి వచ్చును. అందువలననే వివాహ సమయమున ఈ పక్షత్రమును చూపించుట జరుగుచున్నది.

ఈ కాస్మోస్ లో అరుంధతి నక్షత్ర వేగము అన్ని ఇతర గ్రహ నక్షత్రాదుల వేగముల కంటే వేగవంత మయినది. అది అన్ని రకముల నక్షత్ర, గ్రహ, రాశుల ఫోర్సులను తన వేగముతో తొలచి వాటిలో ప్రత్యేక చురుకుదనమును ప్రవేశ పెట్టగలదు. అట్టి అరుంధతి నక్షత్ర వేగమును ఇండివిడ్యువల్ యాక్టివిటీ తొలిచి తన వేగముతో అరుంధతి వేగమును ఉత్తేజ పరచి మరింత చురుకుదనమును అరుంధతి ద్వారా ఇవ్వగలదు. ఆ చురుకు దనముతో ఆ ఇండివిడ్యువల్ కు సంబంధించిన ఆవరణలోని ఉద్దేశ్యములను ఆ ఇండివిడ్యువల్ కు సంబంధించిన అన్ని శాఖ ఉప శాఖల లోని రాశి చక్రములకు హద్దులను ఏర్పరచి ప్రతి శాఖకు ఆవరణ హద్దులను నిర్ణయించి అనంత ఆవరణ మూలము అయిన ఆది యొక్క ప్రధమ మూలమున గల నాశనము లేని సత్య పదార్ధము యొక్క బాగుచేయు తనము, స్వస్థత చేకూర్చు తనమును (హౌల్స్ వర్కింగ్‌ను ప్రవేశ పెట్టి పని ఫలితములు వచ్చునట్లుగా చేయగల ఇండివిడ్యువల్ ఫోర్స్ పని చేయును.

ఒక ఇండివిడ్యువల్ యాక్టివిటీ కి తన అంశ, లేక తన భాగము



అయిన విశ్వావరణలోని తన జీవాంశకు బేధము లేదు. అది ఇది ఒక్కటే. జీవాత్మ ఇండివిడ్యువల్ యొక్క అంశ మాత్రమే. జీవాంశ విశ్వములో 172 లెవెల్స్‌లో రాశి చక్రముతో వివిధ స్థితులలో అనేక లెవెల్స్‌లో హద్దులలో ఉన్నది. అది రాశులు, గ్రహముల, నక్షత్రముల సామూహిక ఫోర్సులపై ఆధారపడి తన జీవ తత్వమును పరిణమించుకొనుచున్నది. ఆవిధముగ పరిణామము చెందు దానిని బాగు చేయుటలో ముఖ్యమైనది అరుంధతి నక్షత్రము. ఈ విషయములు అరుంధతి రెగ్యులేషన్స్‌లో చాల చెప్పబడినవి. అట్టి అరుంధతి నక్షత్రము కూడా ఇవ్వలేని స్వస్థతను ఆ జీవాత్మ మూలము అయిన ఇండివిడ్యువల్ ఫోర్స్ లేక యాక్టివిటీ అరుంధతీ నక్షత్రమును తొలచి తన జీవ అస్థిత్వములన్నింటికి అవసరమైన హద్దులను ఏర్పరచి మరెచ్చటినుండి పొందలేని స్వస్థతను ఆ జీవ స్థితులకు ఈ నామము ద్వారా అందించి వాటిని బాగు చేయగలదు.

ఒక ఇండివిడ్యువల్ యొక్క జీవ స్థితుల జాతకములకు స్వస్థతచేకూర్చుటకు ఈ మెరిడియన్ నామము చాల ఉపయోగ కరము.

**31. Communications consolate expect Sun level signs period.**
**Surrounding auditory origin regulate orders issue independenced prolong.**

**Sun level signs period** = సూర్యుని లెవెల్ లో ఒక జీవము ఏర్పరచుకొను రాశి చక్ర లక్షణములు గల కాల ప్రమాణము

**expect** = నిరీక్షించుచూ ఆపేక్షించుచూ ఎదురుచూచుట

**consolate Communications** = సుఖమును కలుగజేయుటకు అవసరమైన సమాచారములను పంపుట

**Communications consolate expect Sun level signs period** = సూర్యుని లెవెల్ లో ఒక జీవము ఏర్పరచుకొను రాశి చక్ర

లక్షణములు గల కాల ప్రమాణము సుఖమును కలుగజేయుటకు, స్వస్థత కలుగుట నిమిత్తము అవసరమైన సమాచారముల కొరకు నిరీక్షించుచూ ఆపేక్షించుచూ ఎదురుచూచు చున్నది.

**Surrounding auditory origin regulate orders issue independenced prolong**

ఇండివిడ్యువల్ యొక్క స్వతంత్రతపొందిన స్థితి తన నుండి ఆజ్ఞలను బయటికి ఇచ్చుచూ ముందుకు సాగుచున్నది. ఆ ఆజ్ఞలను దాని చుట్టూ ఉన్న శ్రవణేంద్రియ కేంద్రము పద్ధతి ప్రకారము ఒక క్రమము ననుసరించి అనుసరించు నట్లు చేయును.

స్వస్థత కొరకు ఎదురు చూచుచున్న దానికి అవసరమైన ఆజ్ఞలను ఇండిపెన్డెన్స్ ఇచ్చి శ్రవణేద్రియుమునకు అందునట్లుగా అవి అనుసరించునట్లుగా ఒక క్రమ విధానమును ఈ నామము ద్వారా మనము పొందవచ్చును. అనగా ఒక రాశి చక్రము గల జీవి తన అంతర్ వాణిని వినుట, దానిని అనుసరించుటకు అవసరమైన క్రమ విధానమును పొందుట ఈ నామము ద్వారా సమకూరును అని తెలియుచున్నది.

ఇక్కడ మనము చెప్పుకొను స్వస్థత అనగా అంతర్గత మలిన నిర్మూలన అని మనము అర్ధము చేసుకొనవలయును. అనగా కర్మ సంబంధమైన మలినములు తీసివేయుట కొరకు ఈనామము ఇవ్వబడినది.

## 32. Wonders remodel Sun working respect world so high

**Wonders conscience world workings wonderful sections Sun sulphur makes**

**world so high** = ప్రపంచ విధిననుసరించి

**working respect** =ప్రపంచ పరిణామ క్రమములో జీవము గౌరవ పూర్వకముగ పొందుచున్న క్రియా విధానము



ప్రపంచ విధిననుసరించి ప్రపంచ పరిణామ క్రమములో జీవము గౌరవ పూర్వకముగ పొందుచున్న క్రియా విధానములోని అద్భుతములకు సూర్యావరణ నూతనత్వమును కలుగజేయుచున్నది.

**Wonders conscience world workings wonderful sections Sun sulphur makes**

**Wonders conscience** = అంతఃకరణ అనే అంతరాత్మ యొక్క అద్భుతములు,

**world workings** = విశ్వ పరిణామ క్రమము ఇచ్చు క్రియా విధానములు

**Sun sulphur** = సూర్యావరణ వలన ఏర్పడిన ఇండిపెండెన్స్ కంటే ఇతరమయినవి దాని చుట్టూ ఏర్పడిన పొచి లాంటి ఇతర అస్థిత్వములు

అంతఃకరణ అనే అంతరాత్మ యొక్క అద్భుతక్రియలు, విశ్వ పరిణామ క్రమము ఇచ్చు క్రియా విధానములు అనేవి సూర్యావరణ వలన ఏర్పడిన ఇండిపెండెన్స్ కంటే ఇతరమయినవి దాని చుట్టూ ఏర్పడిన పొచి లాంటి ఇతర అస్థిత్వములనే ఏర్పడిన అనేక అద్భుత విభాగములు కల్పించు ప్రక్రియలే. ఈ ప్రక్రియలను కొరకు ఈ మెరిడియన్ నామమును చేయుట వలన మనము తొలగించుకొనుట జరుగును.

## 33. Sukra lead Saturn fixed point figure less on

**Immediate Sun surrounding point all side pervade sulphur aura productions.**

ఒక రూపము ఏర్పడవలయునన్న అది తన చుట్టూ ఉన్న ఆవరణను కుదింప చేసుకొని ఆ కుదింపబడే ద్రవ్యరాశి ఒక క్రమ విధానములో ఏర్పడవలసి ఉన్నది. ఆ విధముగ ఏర్పడుటకు జరుగు క్రియా విధానమును ఈ నామములో ఇవ్వబడినది. ఈ క్రియా విధానము అనేక మెట్లుగా అనేక స్థాయిలలో జరుగును. ఆ మెట్లు అన్నియు మనకు మెరిడియన్ లెవెల్స్ గా మనము వాటిని గుర్తించ వలయును.

**point figure less** = రూపు దిద్దు కొనని ఒక బిందు స్థితి. రూపు దిద్దు కొనుట అనగా ఒక వర్టికల్ లెవెల్ హోరిజాంటల్ గా మారుట. రూపు దిద్దుకొనుట అనగా కొన్ని హద్దులతో ఏర్పడిన పరిధి తన కేంద్రీకృత ఫోర్స్‌తో కేంద్రమును ఏర్పరచుకొనుట.

మన యోగములో ముఖ్యముగ చెప్పబడునది పాయింట్ ఫార్మేషన్ గురించి.ఈవిషయములు విపులముగ పాయింట్ అనే విషయమును గూర్చి వివరించినప్పుడు చెప్పబడినది. గమనించ వలసినది.

మన యోగము ప్రకారము శుక్రుని లక్షణములో ముఖ్యలక్షణము "వైయర్ వర్టికల్ సెటప్". అనగా పరిధి నుండి కేంద్రమును ఏర్పరచు విధానమును శుక్రుడు చేయును. రూప నిర్మాణ కార్యక్రమములో శుక్రుడు నాయకత్వము వహించి కేంద్రమును ఏర్పరచు పనిని మొదట మొదలు పెట్టును. సూర్య కుటుంబములో బాహ్య ఆవరణలో ఉన్న గ్రహము శని గ్రహము. ఈయన పరిధిలో ఉండి తన కేంద్రీకృత ఫోర్స్ తో కేంద్రమును స్థిర పరచును. ఆయన స్థిర పరచు కేంద్రము పైన చెప్పినట్లుగా ఒక రూపు దిద్దుకొనని బిందు స్థితి. ఈ రూపు దిద్దుకొనని బిందు స్థితి అదే లెవెల్‌లో ఉన్న సూర్యుని చుట్టుకొని ఉన్న సూర్య ఆవరణలో ఉండును. ఆవిధముగ ఏర్పడిన రూపుదిద్దుకొనని బిందు స్థితి అన్నివైపుల వ్యాప్తి చెందును. అనగా తన కొక ఆవరణను ఏర్పరచుకొనును. ఆ ఆవరణ ఎట్లాంటిదంటే అది సూర్యావరణలో తనవైన అస్థిత్వములను తనవి కాని అస్థిత్వములను కలగలుపుకొని తనతో కూడి ఉండునట్లుగా ఏర్పడును. తనవి తనవికాని అస్థితత్వములతో అది తన కొరకు ఒక ప్రత్యేకమైన తనదైన ఆవరణను ఏర్పరచు కొనును. అక్కడ ఏర్పడ్డ ఆవరణను శుద్ది చేసి ఒక కేంద్ర బిందువును ఏర్పరచుటయే మన యోగలక్ష్యము. ఇలాంటి మలిన బిందు ఆవరణను శుద్దిచేయు కార్యక్రమము ఈ నామము ను సాధకుడు సాధన చేసిన దాని ఫలితము లభించును.

మనకు ఈ క్రింది నామములు పాయింట్ గురించి కలవు.

**Good dome turnout improved add-up.**



**This is how point building.**

గుడ్ డోమ్ అనగా ఈ విశ్వ కేంద్రము ముందుకు సాగుట లేక మార్పు చెందుచూ కొనసాగుట వలన మనము పైన చెప్పుకున్న బిందు స్థితి లోని ఆవరణలో మెరుగైన స్థితి ఎప్పటికప్పుడు జత కూడునని అందువలన బిందు స్థితి ఏర్పడునని అర్థమగుచున్నది.

ఈ విషయములను మనము అర్థము చేసుకొని ఈ నామమును చేసిన బిందు స్థితి ఏర్పడుటకు గల పరిస్థితులు సమకూరును.

## 34. Sun meridian sorter to repetition time recoup reveal leading liger instrument

**love activity lies spread up independence improved Master's millions of throws.**

**recoup** = పోయినదానిని మరల మెరుగు పరచి తెచ్చుకొనుట.

**liger = lig + er**

**lig = lie = horizontal position** = రూప స్థితిలో ఉన్న

**er = disignates people according to occupation**

**liger = lig + er** = రూప స్థితిలో ఉన్న వాడు

**to repetition** = మరల మరల (పునరుక్తి) చేయుటకు

**Sun meridian sorter to repetition time recoup reveal leading liger instrument**

విశ్వావరణలో ప్రతి ఇండివిడ్యువల్ యొక్క జీవ స్థితికి మెరిడియన్ లెవెల్ గా ఉన్న సూర్య ఆవరణలోని అస్థిత్వములను వాటి స్వభావముల ననుసరించి వేరు పరచి(**sorter**) కాల ప్రమాణములతో ఉండు కుండలిని (**time**)ని మరల మరల పునరుక్తి జరుగుటకు మరల మరల మెరుగు పరచు విధానము రూప స్థితిలో ఉన్న జీవ స్థితి ని నడుపు విధానము దాని నడత దాని పరిణామ క్రమముల వలన తేటతెల్లమగుచున్నది. జీవ స్థితి యొక్క పరిణతకు మూలము అది సూర్యావరణలో మరల మరల పొందు

**sorter**విధానముతో కూడిన పునరుక్తి విధానము ముఖ్య కారణముగా తెలియు చున్నది. ఈ విషయము ఈ నామములో వివరించ బడినది.

**love activity lies spread up independence improved Master's millions of throws.**

**Master's millions =** జీవావరణ నుండి హయ్యస్ట్ వరకు జీవమును తన ఆధిపత్యముతో నడుపు మాస్టర్ లెవెల్స్ లోని అనేక లెవెల్స్ లో సూక్ష్మ అతి సూక్ష్మ ఫోర్స్‌లలో మిలియన్స్ ఫోర్స్.

ఈ మాస్టర్స్ మిలియన్స్ ఫోర్స్ తనకు గల బయటికి నెట్టు లక్షణముతో రూప స్థితిలో వ్యాపించి ఉన్న ప్రేమ తత్వ తీక్షణతను తన ఆవరణ నుండి నెట్టివేయుట వలన ఇప్పటికి ఇండిపెండెంట్‌గా ఎదిగిన ఇండివిడ్యువల్ యొక్క స్వతంత్ర స్థితి మెరుగు పడును.

ఈ నామము వలన ఇండివిడ్యువల్ యొక్క ఎదుగుదలకు అభ్యంతరకరమైనది ఏమిటంటే అది రూప స్థితిలో ఇతర రూప స్థితులతోఏర్పరచుకొనిన ప్రేమ తత్వము.

ఈ ప్రేమ తత్వము ఇండిపెండెన్స్ పొందుటకు అవరోధము అనితెలియు చున్నది. అట్టి అవరోధమును ఈ నామము సాధన చేయుట ద్వారా తీసివేయ వచ్చును.

పునరుక్తి వలన సూర్యావరణలో గల స్వంత స్వభావ ఏకీకరణ జరుగుచుండగా ప్రేమ తత్వము వలన పొందిన బంధనములను తొలగించుట ద్వారా తన సొంత ఆవరణ లోని కేంద్ర స్థితిని మరింత సాంద్రతరము చేయుట జరిగి ఇండివిడ్యువల్ స్థితిని అవ్యక్త బిందు స్థితినుండి ఒక వ్యక్త బిందు స్థితికి చేర్చుట అనే ఈ యోగ ముఖ్య లక్ష్యము ఈ మెరిడియన్ నామముల ద్వారా నెరవేరును.

ఈ మెరిడియన్ నామములన్నింటినీ ఒక కోర్సుగా నెలకు ఒక నామము చొప్పున ప్రాక్టీస్ చేయుట వలన మన యోగ లక్ష్యమును చేరుటకు ఉపకరించును అని మా అభిప్రాయము.



# సద్గురువు

గురు బ్రహ్మ, గురుర్ విష్ణు, గురుర్దేవో మహేశ్వరః అంటూ గురువు త్రిమూర్త్యాత్మకస్వరూపుడని చెబుతోంది వేదం. అంతేగాక ఈ సృష్టిలో గురువు కానిదేదీ లేదని కూడా అంటోంది. ఉదాహరణకు కుక్కనుండి విశ్వాసాన్ని, చీమనుండి శ్రమైక జీవనాన్ని, పాము నుండి స్థిర నివాసం పట్ల వ్యామోహం లేని మనస్తత్వాన్ని, ఇంకా అసలు ప్రకృతి నుండి పరహితాన్ని నేర్చుకో మంటూ సర్వం గురు మయంగా చెబుతున్నాయి మన శాస్త్రాలు. 'గు' ఇత్యంధకారస్య, 'రు' శబ్ద తన్నిరోధకః అంటూ అంధకార మయ మైన అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞాన జ్యోతులు వెలిగించే వారే గురువు అంటుంది కూడా. కానీ భగవద్గీత వాదన చూస్తే 'ఉద్ధరేత్మానాత్మానం' అంటూ ఈ లోకంలో ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి అని తెలుస్తోంది. అయితే గీతాచార్యుని మనోగతం బహుశా 'నీవు గురువును ఆశ్రయించి మార్గం తెలుసుకున్నా ఆ మార్గంలో ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకోవలసింది మాత్రము నీవే తప్ప నీవు మరెవరిచేత ఉద్ధరింపబడవు' అని కావచ్చు. అయితే ప్రస్తుత సమాజంలో చూస్తే నేడు గురువు పొట్టకూటికి పనికివచ్చే విద్యను నేర్పి చేతులు దులుపు కుంటున్నాడు తప్ప, ఆయన నేర్పిన విద్య శిష్యుడికి జ్ఞానాన్నివ్వటల్లేదు సరికదా, కనీసపు మానవతా విలువలను పెంపొందించలేక పోవటం చూస్తే అందరూ గురువనే పదానికి పిలువుకూ అర్హులు కారని , దేవుడు కోపించినా గురువు కాపాడగలడుగానీ, గురువు కోపిస్తే రక్షించేవారెవ్వరూ లేరనేవాదన ఎంత వరకు కరెక్ట్ అని అనుమానం వస్తుంది. బహుశా అది అసలయిన గురుశిష్య సంబంధం పాటించిన చోట మాత్రమే వస్తుందేమో.

కేవలం గురువు యొక్క ఆవశ్యకత చెప్పటానికి మాత్రమే శ్రీరాముడు వసిష్ఠుని, శ్రీకృష్ణుడు సాందీప మునిని ఆశ్రయించినట్లు తెలుస్తుంది. మరి ఈ లోకంలో గురువు పాత్ర ఇంతేనా! ఇంతకు మించి గురువు శిష్యుడికేమీ చేయలేడా? అని ప్రశ్నించుకుంటే మన

సత్యయోగం ఈ విధానాన్ని పూర్తిగా విభేదిస్తుంది. ఇక్కడ మనం ఫిజికల్ మాస్టర్ గా పిలుచుకునే వ్యక్తి ఎంతటి శక్తి మంతుడంటే ‘ఇనీసియేషన్ లేదా ఉపదేశం అనే పేరుతో జరిగే కార్యక్రమంలో ఫిజికల్ మాస్టర్ లేదా గురువు మనలోపలకు తన హయ్యర్ రూపంలో ప్రవేశించి సాధకుడు ఎప్పుడు సాధనకు ఉపక్రమించినా తను ముందుగా రియాక్ట్ అయి పరబ్రహ్మంతో మనల్ని అనుసంధానం చేస్తూ సాధనా క్రమములో ఒక బ్రిడ్జిగా పని చేస్తూ, మనకు సాధనలో ఎదురయ్యే ఆటంకాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ మన నిరంతరాభివృద్ధికై పాటుబడటం ఓ అపూర్వ ఘట్టం. బహుశా ఏ ఇతర ఆధ్యాత్మిక మార్గంలో ఇట్టి అదృష్టం మనకు కన్పించదు.

గురుకారణమంటూ, గురుపదేశమంటూ సమాజంలో మనకు వినిపించే పదాలను పరిశీలిస్తే ఏదో ఒక బీజాక్షరాన్నో, నామాన్నో తననాశ్రయించిన వారికిచ్చి, ఇక దాన్ని సాధన చేసుకొని తరించ మంటూ గురువులు చేతులు దులుపుకోవటం మనం చూస్తున్నాం. సాధకుని శ్రద్ధనుబట్టి ఫలితముంటుంది అని సాధకుని మీద వదలివేయటం జరుగుతుంది.

కానీ మనయోగంలో సాధకుని యోగంలో జేర్చుకొనుట అనేది ఒక ప్రత్యేక విధానము. యోగములో జేరవలయుననే అభిలాషతో వచ్చిన వానితో కొంత సేపు మాట్లాడి అతనిని యోగములో చేర్చుకొనుటకు తనకు గల అంతర్ అవగాహన తో నిర్ణయించుకొనుట జరిగి అతనిని తన తోటి సాధకునిగా తీసుకొనుటకు గాను ఇనీసియేషన్ అనే ప్రొసెస్ ఒకటి జరుగును. దాని ద్వారా “మాస్టర్స్ వ్యూ” ను తన వాయిస్ అనే కవర్ ద్వారా ఫిజికల్ మాస్టర్ నుండి ప్రొజెక్ట్ అయి సాధకునిలో నిక్షిప్తమగును. ఈ విధముగ ఫిజికల్ మాస్టర్ గారి హయ్యర్ సాధకునిలో ప్రవేశించి సాధకుని సాధనా క్రమమును పర్యవేక్షించుచూ,పరిరక్షించుచూ అవసరమైన పురోగతిని నిర్దేశించుచూ ఉండును. ఇక్కడ శిష్యుడు చేయవలసినది సాధనకు పంక్చ్యువల్‌గా, ఒబీడియంట్‌గా, సిన్సియర్‌గా కూర్చొనుట, తనలో తన ఫిజికల్ మాస్టర్



ద్వారా జరుగుచున్న యోగ ప్రక్రియను గమనించుట, డైరీ వ్రాయుట, అవసరమైనచో ఫిజికల్ మాస్టరుగారికి విన్నవించుకొనుట మాత్రమే. ఇంత సులువయిన విధానము మరి ఎచ్చటనూలేదు. సాధకుని అంతర్గతముగ ఉండి ఒక అనుభవజ్ఞుడు పనిచేయుట, ఫలితములను సాధకునికి అందించుట అనే విధానము ఈ ఒక్క యోగముననే ఉన్నది. సాధకునిలో వర్కింగ్ జరుగుట దానిని గమనించుట అనే విషయము ప్రతి సాధకునికి అనుభవమునకు వచ్చుట నిత్య సత్యమే.

మన సత్యయోగంలో సాధకుని సాధనా బాధ్యతను ఫిజికల్ మాస్టర్ పూర్తిగా తీసుకుంటాడు. నీకేదైనా సమస్య వస్తే అది డైరీలో వ్రాయి అంటూ ఓ ఫిజికల్ మాస్టర్ తన సాధకులకు సూచించటం, ఆ సాధకులు ఆ సమస్యను డైరీలో వ్రాస్తున్నప్పుడు, లేదా వ్రాసిన వెంటనే సమస్య మాయమవటం లేదా పరిష్కరించబడటం చూస్తే, ఫిజికల్ మాస్టర్ నీకు భిన్నంగా కాక నీలోనే హయ్యర్ రూపంలో ఉండి నీ మనసుకు కష్టం, లేదా సాధనకు అవరోధం కల్గిన వెంటనే స్పందించి తన యోగ శక్తి ద్వారా తక్షణం పరిష్కరించి నీ సాధనకు అంతరాయం లేకుండా నిన్ను ప్రగతి పథంలో నడిపిస్తున్నాడన్నది నిర్వివాదాంశం.

మాస్టర్ సి.వి.వి.గారు శరీరాన్ని చాలించక ముందు నిత్యం సాధకులు ఉదయం సాయంత్రం మాస్టరుగారింటికి సాధనకు వచ్చేవారట. ఒకరోజు ఓ సాధకుడు ఏదో కారణంగా రాలేక పోయాడు. అతనేదో సమస్యతో మానసికంగా బాధపడుతున్నాడట. ఇంట్లోనే ప్రేయరు టైమ్‌కు కూర్చొని మనసులోనే మాస్టరుగారిని స్మరించి తన సమస్యను చెప్పుకున్నాడట. ఆ మరునటి రోజు అతను మాస్టరుగారింటికి సాధనకు వచ్చి, సాధన అయి అందరూ వెళ్ళిపోయాక తాను ఒంటరిగా మాస్టరుగారిని కలిసి తన సమస్య చెప్పాడట. వెంటనే మాస్టరుగారు‘ఎన్నిసార్లు చెబుతావ్, నిన్న చెప్పావుగా’ అన్నారట. ఆ క్రిందటి రోజున అసలు మాస్టరుగారింటికి సాధనకే ఇతను రాలేదు. కానీ మాస్టరుగారు ఆవిషయాన్ని గ్రహించారంటే, ఈ సాధకుడికి ఫిజికల్ మాస్టరు అయిన మాస్టరుగారు అతనిలోనే ఉన్నాడన్న వాదనకు

ఎంత బలం చేకూరిందో చూడండి.

అలాగే యం.బి.యన్. గారి వద్ద ఎప్పుడూ భక్తి శ్రద్ధలతో ఉండే ఓ సాధకుడు ఎక్కువగా ప్రేయరు మిస్సవుతూఉండేవాడట. అతడిని యం.బి.యన్.గారు అప్పుడప్పుడు పనుల మీద బయటికి పంపుతూ ఉండేవారట. అతడు మనసులో అయ్యో నేను సాధన సరిగ్గా చేసుకోలేక పోతున్నానే అనే బాధ ఉండేది. ఒక రోజు ఆ బాధను యం.బి.యన్.గారి ముందు ఇలా వ్యక్తం చేశాడు. ‘గురువు గారూ, అందరూ చక్కగా సాధన చేసుకుంటున్నారు కానీ నేను మాత్రం తరచూ సాధన సమయంలో మీరు చెబుతున్న పనుల నిమిత్తం బయటికి వెళ్ళవలసి వస్తున్నది, నేను సాధన మిస్సవుతున్నాననే బాధను వ్యక్తం చేశాడట. అప్పుడు యం.బి.యన్. గారు సాధన చేయటం, ఫలితాన్నివ్వటం అంతా నాచేతుల్లోనే ఉంది, నేను చూసుకుంటాను అని అభయం ఇచ్చారుట. ఈ విషయాన్ని బట్టి చూచినా ఈ యోగంలో శిష్యుడిని లేక సాధకుడిని అనుక్షణం ఆంతరంగికంగా ఉంటూ నడిపించేది ఫిజికల్ మాస్టర్ లేక గురువే అన్న సత్యాన్ని చాటుతూ ఈ గురువే సద్గురువని సాధకుడిని ఉద్ధరించగలడని స్పష్టంగా తెలుస్తున్నది కనుక సాధకులమయిన మనం ఎంత అదృష్టవంతులం. అంటే సత్యయోగ ప్రవేశమే ఓ అదృష్టం అయితే ఇక్కడి ఫిజికల్ మాస్టర్ కేవలం మార్గం చూపే గురువు కాకుండా సాధకుడిని సాధకుని అంతరంగమందుండి తనే యోగ ప్రక్రియను చేయుచూ ఉద్ధరించే సత్యయోగ సద్గురువని చెప్పటంలో ఎంతమాత్రం సందేహం లేదు.

గురువుగారు ఒక విషయమును బాహ్యమునుండి చెప్పిన అది అందరికీ ఒకే విధముగ అర్ధమవవలసిన పనిలేదు. ఒక్కొక్కరి ఆంతరంగిక సామర్ధ్యమును బట్టి వారికి అర్ధమగుట సంభవించును. జ్వరము ఒకటే అయినను అందరికి ఒకటే మందు పనిచేయదు. ఎవరికి తగ్గ మందు వారికి ఇచ్చిన గాని వారికి స్వస్థత చేకూరదు. అదే విధముగ ప్రతి సాధకునిలో ఒకనామము ఒకే విధముగ



పనిచేయదు. వారికి గల కర్మబంధములను బట్టి, వారికి గల అభ్యంతర పరిస్థితులనుబట్టి అది దాని వర్కింగ్ ను ఇచ్చును. దానిని బట్టి ఆ నామము ఫలితము లేక వర్కింగ్ పూర్తి అగుటకు రకరకముల పరిణామములను అది తీసుకొనును. అందువలననే ఈ యోగ విధానములో ఫిజికల్ మాస్టర్ ప్రతి సాధకునిలో జొరబడి ప్రతి ఒక్కరినీ ఒక్కొక్కరిగా ఉన్నత పరచుట ఈ యోగ విధానము. బాహ్యము నుండి ఒక్కొక్కరిని వారికి తగినట్లుగా తీర్చి దిద్దుటయే ఈ విధానపు ప్రత్యేకతయే కాక పరిపూర్ణమైనది. సాధకుని అంతర్గతముగ నుండి ఒక నామము యొక్క ప్రాసెస్ ఏ విధముగ జరుగుచున్నది గమనించుచూ దాని వలన కలుగు సాధక బాధలను గమనించుచూ ఆ ప్రాసెస్ ను తిన్నగా, సజావుగా జరుగునట్లు చేయుట ఫిజికల్ మాస్టర్ పనిగా మన యోగము చెప్పుచున్నది. సాధనా ప్రక్రియను ఎప్పుడు ఎవరిలో వేగవంతమగ నడపాలి, ఎప్పుడు వేగము తగ్గించాలి అనేవి లోపల ఉండి గమనించుచూ చేయుట మన యోగ విధానమ. ఎవరి కల్మషము వారిది, ఆ కల్మషమును తొలగించు విధానము ఎవరికి వారికి ప్రత్యేకము. సాధకుని లోపల జరుగు క్రియా విధానము వలన ఏ విధమయిన ఇబ్బంది సాధకుని స్థూల దృష్టికి వచ్చిననూ, ఆ ఇబ్బందిని తను డైరీలో వ్రాసుకొనినగాని, లేక తన ఫిజికల్ మాస్టరుగారికి చెప్పుకొనినగాని ఆ ఇబ్బంది తొలగుటను మనము గమనించుచున్నాము. ఆ ఇబ్బందులను స్థూలము వరకు రాకుండా చూసుకొను బాధ్యతను ఫిజికల్ మాస్టరుగారు తీసుకున్నట్లుగ సాధకుని దిన చర్యలో గమనించుట జరుగును. అందువలననే ప్రతి సాధకుడు తన ఫిజికల్ మాస్టరుగారితో కాన్టాక్ట్ లో ఉండుట అవసరమని చెప్పుట జరిగినది. ఇది ఒక విధముగ వెనుకటి గురుకుల అభ్యాసముతో సమానము. అక్కడ గురువును అనుసరించి శిష్యుడు ఉన్నట్లుగనే ఇక్కడ కూడా ఎప్పుడూ గురువుగారితో కాన్టాక్ట్ తో ఉండుట అనేది గురువును అనుసరించి ఉన్నట్లుగనే అవుతుంది. శిష్యుని సాధక బాధలు గురువుకు తెలియపరచగనే అవి తీరునట్లుగ గురువు

సంకల్పించుట దాని ఫలితమును తక్షణమే శిష్యుడు పొందుట అనేది మన మార్గములో మొదటినుండి ఇప్పటివరకు జరుగుచున్న ప్రక్రియయే.

ఎక్కడయితే గురు-శిష్య సంబంధము కొనసాగుచున్నదో అక్కడ ఆధ్యాత్మిక ఉన్నతి ఒడుదుడుకులు లేకుండా కొనసాగుచున్నదని మనము గుర్తించ వచ్చును.

సత్యయోగములో గురువు బాధ్యత ప్రాణా ట్రీట్ - యోగ టీచ్. సాధకునికి ప్రాణమును అందించి అతనికి అవసరమైన ట్రీట్‌మెంట్ ఇచ్చుట, యోగ విషయములను టీచ్ చేయుట బోధపరచుట అనే రెండు ప్రక్రియలను సమర్ధవంతముగ చేసి శిష్యుని ఉన్నతికి ఎల్లవేళలా తోడ్పడుచున్నట్లుగా ఉండవలయును.

మంత్ర మిచ్చినంత మాత్రమున గురువు కారు. జన్మ రాహిత్య మార్గమును చెప్పుట సాధారణముగ జరుగును. కానీ మనయోగమున జరుగు విధానము వేరు. తల్లి బిడ్డ బీజమును తన గర్భమున పెంచి పోషించి జన్మనిచ్చినట్లుగనే మన యోగములో గురువు శిష్యుని హృదయమందు స్థితమై మాస్టరుగారు నిర్ధారించిన యోగ ప్రక్రియను జన్మరాహిత్యము జరిగి విశ్వావరణ నుండి విముక్తి పొంది ఒక స్వతంత్ర స్థితికి చేరు వరకు బాధ్యత వహించును. అంత దనుక శిష్యుని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అవసరములను ప్రతి క్షణము తన పర్యవేక్షణలో గమనించుచూ తీర్చుచూ రక్షణ చేయును.

స్థూల శరీరమునకు వచ్చిన బాధలను వ్యధలను గురువుకు చెప్పుకొనుట ద్వారా తీర్చబడుట సహజముగ జరుగుట అందరికీ తెలుసు. కానీ గురువే స్వయముగ తన ప్రమేయముతో శిష్యుని అవసరములను తీర్చుట కూడా జరుగును.

ఒక సారి జె.కె.యం. గారిని యం.బి.యస్. గారు ఒక కోర్స్ లీడ్ చేయమని చెప్పి వెళ్ళి పోయారు. వీరు లీడ్ చేస్తుండగా వారినుండి డిస్ట్రిబ్యూషన్ బాగుగా జరుగుచున్నది. కానీ వారికి కోర్స్ జరుగుచుండగా గొంతు ఎండి పోయినట్లుగా అగుచున్నది. వారు ప్రాసెస్ అయిన తరువాత కండ్లు తెరవగా వారి ముందు యం.బి.యస్



గారు మిరియాలతో కాచిన పాల గ్లాసుతో నిలుచొని ఉండి వీరికి అందించారు. అంత జాగ్రత్తతో శ్రద్ధతో శిష్యుని గమనించి వారి శారీరక అవసరమును తీర్చుట జరిగినది. అదే విధముగ ఈ మధ్య పిడుగురాళ్ళ యోగా స్కూలులో ఒక సాధకురాలు యోగా స్కూలులో జరుగుచున్న ముఖ్యమైన కోర్సులో ఉండగా ఆమెకు విపరీతమైన దాహము వేసినది. ఆ దాహముతో నోరు ఎండి పోయు అత్యవసరమైనది. కానీ ఆమెకు కోర్సు నుండి వెళ్ళుట మనస్కరించక అటులనే కూర్చొనగా ఫిజికల్ మాస్టరుగారు ఒక గ్లాసెడు నీటిని అందించగా ఆమె త్రాగిన దృశ్యము కనబడినది. ఆ తరువాత దాహము తీరినది. కోర్సు అయిన తరువాత కూడా దాహము వేయలేదు. యాస్ట్రల్ లెవెల్‌లో జరిగిన విషయము స్థూలము వరకు కండెన్స్ అయి ఫలితము స్థూలమునకు వచ్చుట ఇక్కడి విషయము.

మొదటి ఉదాహరణ గురువు యొక్క ప్రత్యక్ష ప్రమేయముకాగా రెండవ విషయము గురువు యొక్క సూక్ష్మ లెవెల్ లో ప్రమేయము.

గురువుకు సాధకునిపై గల ప్రేమ ప్రాపంచిక ప్రేమానురాగ బంధాతీతము. గురువు గొప్పతనమును ఎక్కడో మహనీయులు పొందిన విషయములను గ్రంధముల ద్వారా తెలియుచున్నవి. కానీ మన యోగములో ప్రతి సాధకుడు తన సొంత అనుభవమునకు తెచ్చుకొనవచ్చును. అందువలననే దీనిని ప్రాక్టికల్ యోగ అన్నారు.

ఎవరైతే తను పొందిన అనుభవములను తన అనుయాయులకు దాపరికము లేకుండా అందించాలి అని అనుకుంటాడో వాడే అసలయిన గురువు.

శిష్యుడు ఎవరి సమక్షంలో అయితే నిశ్చల మనస్సును ఏకాగ్రతను తన ప్రమేయము లేకుండా పొందగలడో అతడే సద్గురువు.

యోగ అభ్యాసము మొదలు పెట్టగనే ప్రతి వాడు గురువు కావాలనే తపన ఉంటుంది. అది అభినందనీయము కాదు. అది తనంత తానుగా పది మందిని దగ్గరకు చేర్చుకొనినంత మాత్రమున ఆ స్థాయి రాదు. ప్రతి వాడు మొదటగా భక్తుడు కావాలి. పూజలు

యజ్ఞ యాగాదులు చేసినంత మాత్రమున అతనిని భక్తుడు అనలేము. తనలో తన ఆరాధ్య దైవమును చూడ గలిగిన వాడే భక్తుడు. ముందుగా తన గురువును భక్తితో ఆరాధించాలి. తన గురువును తనలో చూడగలగాలి. తన అంతరమున తన గురువుతో సంభాషించగలగాలి. దీనినే కన్సల్టేషన్ అంటారు. తన లక్ష్య సాధన కొరకు నిరంతర తీవ్ర సాధన చేయాలి. ఎన్నో ఒడుదుడుకులను నెగ్గుకు రావాలి. ఎంతో అనుభవాన్ని గడించాలి. ఆతరువతనే బోధకుడు కావాలి కానీ తనకు తెలిసిన మిడి మిడి జ్ఞానముతో బోధకుడుగా మారుట వలన తనను అనుసరించువారిని తప్పు దోవ పట్టించు అవకాశము కలదు. ఈ విధముగ తెలిసీ తెలియని జ్ఞానముతో ఇతరులను తప్పు దోవ పట్టించుట ఆధ్యాత్మిక ప్రపంచమున మహా నేరము.

నాకు తెలిసినంత వరకు స్థూలముగ ఉన్నవ్యక్తి కంటే అతని హయ్యర్ ఖచ్ఛితముగ జ్ఞానవంతమయినది గా ఉంటుంది. ప్రతి గురువు తన హయ్యర్‌ను తన శిష్యునిలో ప్రతిష్టించుట, శిష్యుడు తనలోని గురువు హయ్యర్‌తో కన్సల్ట్ అగు స్థితికి వచ్చు వరకు భాహ్యము నుండి గైడ్ చేయుట, ఆ తరువాత లోపలి నుండే తను గైడ్ చేయుట మొదలు పెట్టును. నేను మా గురువుగారిని ఆధ్యాత్మిక పరమైన సందేహాలు అడగే వాడిని. దానికి వారు సమాధానముగా నీకే తెలుస్తుందిలే అనేవారు. ఈ విషయములో మాగురువుగారయిన జె.కె.యం. గారు ఈ విధమయిన విధానమును పాటించెడి వారు. కొద్ది రోజులకు నా అంతరమునుండి ఇన్ట్యూషన్ గా నాకు తృప్తి కరముగా సమాధానము వచ్చెడిది. ఆ వచ్చిన సమాధానము మరల మారునదిగా ఉండెడిది కాదు.

ఒక గురువు వద్ద సంపూర్ణ శిక్షణ పొందునట్లుగా తీర్చి దిద్దబడినవాడే నిజమయిన శిష్యుడు. అట్టి నిజమయిన శిష్యులలో ఏఒక్కరినో లేక ఇద్దరినో ఉపదేశార్హులుగా ఆ గురువు నియమిస్తాడు. అట్టి ఉపదేశార్హుల ద్వారా ఆగురువు పనిచేస్తారు. ఇది యదార్ధ ప్రత్యక్షానుభవము. ఈ విధముగ సద్గురు పరంపర కొనసాగును.



# శ్రద్ధాంజలి

శ్రీమతి మద్దూరి లక్ష్మి శ్రీజె.కె.యం. గారి శిష్యురాలు, 2014మే నెల 11వ తారీఖున పరమపదించిరని తెలియచేయుటకు విచారించు చున్నాము. ఆమె, ఆమె తల్లిగారి ద్వారా ఈ యోగము గురించి అవగాహన పొంది జె.కె.యం. గారి వద్ద ఇనీసియేషన్ తీసుకొని శ్రద్ధతో గత 40 సం॥లనుండి మన నూతన యోగమును చేసుకొనుచున్నారు. ఆమె జీవితములో ఎన్నోసార్లు మృత్యుముఖము వరకు వెళ్ళి మాస్టరుగారి దయతో ఆమె యోగ జీవితమును కొనసాగించిరి. యోగసాధన విషయములో శరీరము తట్టుకుంటుందో లేదో అనే భయము లేకుండా "ఏమవుతుంది, మహా అయితే శరీరము పోతుంది'' అనే పద్ధతిలో యోగమును, మహా ఆపేక్షగా, లక్ష్యసిద్ధి కొరకు సాధనను కొనసాగించెడిది. యోగ సాధన విషయములో ఆమె భర్త, ఆమెకుటుంబ సభ్యులు ఆమెకు పూర్తి సహకారము అందించుట ఆమె పట్టుదల నెరవేర్చుకొనగలుగుటకు ఒక కారణము. అది ఆమె అదృష్టము.

సెంట్రల్ లోటస్ కమిటీ ఏర్పడినప్పటినుండి ఆమె కమిటీ మెంబరుగా ఉన్నది. ప్రతి లోటస్ కమిటీ మీటింగ్ నందు యాక్టివ్ గా పార్టిసిపేట్ చేసేది.

ఆమె 2007న జరిగిన మాస్టర్ యం.బి.యస్. గారి శత జయంతి ఉత్సవములో మాట్లాడుతూ "మాస్టరుగారు నా ఊపిరి'' అని తెలిపిరి. దానిని బట్టి ఆమెకు ఈ యోగము అనిన ఎంత అభిమానమో అర్ధమగుచున్నది.

ఆమె జీవితమును ఒక ఆదర్శ సాధకురాలిగా గడప గలిగినది. ఆమెకు యోగ సాధన విషయములో అనేక అనుభవములు వచ్చెడివి. ఆమె కుటుంబ సభ్యులు వాటిని మాకు అందచేసిన ప్రచురించగలము. అవి ఇతర సాధకులకు మార్గదర్శనములుగా ఉండునని నా నమ్మకము.

ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ చేయుచూ, ఆమెకు ప్యూర్ మెర్రీ లైఫ్ రూపమ్ ఏర్పడవలయునని మాస్టరుగారిని ప్రార్ధించుచున్నాము.

జె.నారాయణమూర్తి మరియు ఆమె సాధక మిత్ర బృందం.

# FIRST ORIGIN
## under Master's view
**(from Master C.V.V. 's explanation)**

గతసంచిక తరువాయి . . . . . . .

# Leprus, lieburf, pusfigrity




**creation diagram**



సృష్టి కొరకు ఇవ్వబడిన మొత్తము సర్కిల్ లో అడుగు (క్రింది) అర్ధ భాగములో సృష్టి వ్యక్త స్థితికి వచ్చును. ఈ వ్యక్త స్థితిలో జీవము ఆవిర్భవించి అక్కడ గల "మైక్రో" కు ఒక తొడుగుగా ఏర్పడును. అనగా మైక్రో అనేదానికి మౌల్డింగ్స్ అవసరము. ఈ మౌల్డింగ్స్ ఇచ్చుటకు విశ్వావరణ దానికి జీవావరణను కల్పించినది. ఈ జీవావరణతో మైక్రో అనేది ప్రొలాంగ్ అగుచున్నది. ప్రొలాంగ్ అగుట అనగా దానిలో ఏర్పరచబడిన ప్రోగ్రామ్ అయిపోయేవరకు అది తన అస్థిత్వమును నిలుపుకొనుట. అనగా అది తన లో ఉన్న ప్రోగ్రామ్ ఉన్నంతవరకు వ్యక్త స్థితిలో ఉండును. ఆ తరువాత తన పైస్థాయి లోనికి పోవును. అక్కడ మరల ప్రోగ్రామ్ ను పొంది మరల వ్యక్త స్థితికి వచ్చును. ఏదయితే ప్రోగ్రామ్ ను పొందుతుందో అది ఎప్పటినుండో ఉంటూ ఉన్నది. అది వ్యక్త అవ్యక్తమనే స్థితుల మధ్య ఉంటూ పిరియడ్స్ ను పొందుతూ ఉంటుంది. అనగా అది చివరి సర్కిల్ లో క్రింది భాగమున కొంత కాలము పై భాగమున కొంత కాలము తిరుతూ ఉంటుంది. దీనికి పిరియడ్స్‌ను కలుగజేయునది కూడా ఎప్పటినుండో ఉంటునే ఉన్నది.

మైక్రో అనే దానికి "మెమరీ" అనేది ఒక కవర్ గా ఏర్పడినది. మెమరీ అనగా జీవ ప్రజ్ఞ.

Kundalini = కుండలిని అనేది జీవ ప్రజ్ఞ తొడుగునకు అభేద్యకవచము. ఇది సెకండ్స్ వన్ కుంచించుకొనుట వలన ఏర్పడిన ఘనీభవ స్థితినే కుండలిని అంటారు.

పై విషయములు అన్నియు సృష్టి గురించి వివరముగ చెప్పిన విషయములు కావు. కుదించి పూర్తి విషయమును కొంచముగ స్థూల దృష్టికి అర్థమగునట్లుగ చెప్పబడినది. ఒక్కొక్క విషయమును ఇంకనూ ఎంతో వివరించ వలసి ఉన్నది. ఆయా సమయములలో వాటి గురించి విస్తృత పరచుచూ వివరాణాత్మకముగ వివరించుట జరుగును.

కొన్ని విషయములను సృష్టి ఆది యందు కలవని చెప్పుట జరిగినది. అవి ఖచ్చిదముగ ఏ స్థాయిలో కలవో చెప్పుట జరుగ లేదు. వాటిలో ఈ క్రింది విషయములు కూడా ఉన్నవి.

విశ్వ కుండలిని (సంపూర్ణ ఘనీభవ స్థితి)ఫార్మేషన్ కు ముందే ఉన్న ఎన్నో స్థితులలో **Leprus, lieburf, pusfigrity** అనే స్థితులు ఉన్నవని చెప్పుట జరిగినది. ఇవి అత్యంత గొప్ప లైఫ్ ఫోర్స్‌లుగా గర్భమును ధరించి అందుండి ఉద్భవించినదియే విశ్వ కుండలిని.

**The level pusfigrity is on the other side of Howling level which is never known and acted to this portion and there is no form to give attribution to it and that was taken for creation work. As shown in the diagram, after getting several stages, it stood at the stagnant level. Only a micro has prolonged and came to the memary level and formed as Kundalini and that was taken for creation work.**

ఇక్కడ మనము గమనించవలసిన విషయము ఒకటి ఉన్నది.

లెవెల్ వేరు లిమిట్ వేరు. లెవెల్ అనగా ఒక ఆవరణ. అందులో కొన్ని హద్దులతో ఉన్న ఆవరణను లిమిట్ అంటారు.

పస్‌ఫిగ్రిటీ(అక్కిరాజు విద్యారణ్యులు గారి యోగా థియరీ వాల్యూమ్1 లో **pusifigrity** అని ఉన్నది. పసిఫిగ్రిటీ అని వ్రాయుట తప్పు. - మాస్టరుగారి డైరీలో **PUSFIGRITY** అనియే ఉన్నది.) అనే లెవెల్ హౌలింగ్ అనేదానికి వేరొకవైపున ఉన్నది. హౌలింగ్ గురించి వ్రాయుచూ ఇది కాస్మాస్ లోనికి రిఫ్లెక్షన్ గా వచ్చినది అని చెప్పినారు. ఈ రిఫ్లెక్షన్‌గా వచ్చిన దాని కంటే ముందుగనే దానిలో అంతర్భాగముగ పస్‌ఫిగ్రిటీ ఉన్నదని మనము అర్దము చేసుకోవాలి. ఇది ఎప్పుడూ తెలియబడని స్థితిలోనే ఉన్నదని మాస్టరుగారు చెప్పిరి. దీనికి ఎలాంటి రూపమును ఇవ్వలేని స్థితిలో అది ఉన్నది. దీనిని రిఫ్లెక్షన్ ద్వారా



క్రియేషన్ లోనికి తీసుకొనబడినది. బొమ్మలో చూపిన విధముగ అనేక రూపాంతరములను చెంది ఒక స్టాగ్నెంట్ స్థితికి వచ్చి ప్రజ్ఞ గల ఒక కుండలినిగా ఏర్పడినది. దానిని సృష్టి కార్యక్రమములోనికి తీసుకొనుట జరిగినది.

**There was no kind of existence like a tube cube or circle and such a one to have in conception. Bellow that level is to take as HOWLING and the other levels upto Healing and to take these two in the same conception.**

ఈ 'పస్‌ఫిగ్రిటీ' కి ఎలాంటి వ్యక్త స్థితిలేదు. దీనిని ఒక ట్యూబ్‌గా గాని, ఒక సర్కిల్ గా గాని లేక ఒక క్యూబ్ గా గాని ఊహించలేము. ఇలాంటి భావము ఏర్పాటు కంటే ముందు విశ్వావరణకు రిఫ్లెక్షన్‌గా వచ్చినది. దీని క్రింది లెవెల్స్ గనే హౌలింగ్, హీలింగ్ మొదలగు లెవెల్స్ ఉన్నవి. దీని గురించి ఈ విధమైన భావన మాత్రమే మనకు ఉండవలయును.

**The Pusfigrity is the cause for sounding these as 'Healing, Halling and Howling and from the Howling level to healing limit came as second.**

**second means to increase as 100.**

హౌలింగ్ నుండి హీలింగ్ వరకు ఉన్న స్థితులను ఆ విధముగ ఉచ్చరించుటకు కారణము పస్‌ఫిగ్రిటీ యే. రిఫ్లెక్షన్ లెవెల్‌లో ఒక లిమిట్ గా ఏర్పడినది. ఆ ఏర్పడిన లిమిట్ సెకండ్స్ స్థితిని కలిగి ఉన్నది.

సెకండ్స్ అనగా అది **100** స్థాయికి తనలోని ద్రవ్యరాశిని వృద్ధి చేసుకొనినది. ఆ విధముగ వృద్ధి అయిన స్థాయి మాత్రమే విశ్వ ఆవరణలోనికి వచ్చినది. విశ్వములోనికి హీలింగ్ గా వచ్చిన మొదటి స్థితి **100** గ్రేడ్ లో ఉన్నది. ఈ హండ్రెడ్ గ్రేడ్ హీలింగ్ విశ్వము

స్టాగ్నెంట్ లెవెల్ విశ్వమునకు అంతరముగా ఉన్నది. దీనిలోనికే ఇండివిడ్యువల్ హయ్యర్ కు సంబంధించిన "వార్జ్ యూనిట్" లెంట్ గా వచ్చినది. అనగా హండ్రెడ్ గ్రేడ్ విశ్వములోనికి అదే స్థాయిలోని 100 గ్రేడ్ ఇండివిడ్యువల్ పరమాత్మిక్ వార్జ్ యూనిట్ గా వచ్చినది.

మరి **100**గా వృద్ధి చెందుట **(increase)** అంటే ఏమిటి?

ఒక ఆవరణ కండెన్స్ అయిన ఒక లిమిట్ గా మారును. మొదటి ఆవరణలో వ్యాపించిన భావము కుంచించుకొని దాని కేంద్రము చుట్టూ తన లోని ద్రవ్యరాశిని సాంద్రతరము(చిక్కబడునట్లు) చేయును. ఆ విధముగ సాంద్రతరము అగుట వలన దాని కేంద్రములో ఆ స్వభావ ద్రవ్యరాశి వృద్ధి అగును. దీనినే "ఇంక్రీజ్" అగుట అంటారు. ఆ విధముగ ఇంక్రీజ్ అగుటలో గల ఒక స్థాయి 100 స్థాయి. మహా సూక్ష్మ స్థితిని క్రోర్స్× క్రోర్స్ గ్రేడ్ గా తీసుకున్న, కుంచించుకొనుచూ పోయి లాక్స్× లాక్స్ గ్రేడ్ గాను, అది మరల కుంచించుకొని 1000×1000 గ్రేడ్‌గాను, అది మరల కుంచించుకొని 100×100 గ్రేడ్ గను కుంచించుకొనును. దీనిని 100 గ్రేడ్ స్థాయి అంటారు.

**"Healing permanent above" - this limit is to take above the Howling level. This should be called 'Pusfigrity Healing or Pusfigrity reflection'. This formed a Howling.**

**"Healing permanent above"** అనేది హౌలింగ్ లెవెల్ కు పైన ఉన్నది. దీనిని పస్ఫిగ్రిటీ హీలింగ్ అని అంటారు. దీనినే పస్ఫిగ్రిటీ రిఫ్లెక్షన్ అని అంటారు. ఇదియే హౌలింగ్ ను (బొమ్మలో చూపిన మొదటా స్థాయిని) ఏర్పరచినది.

**Pusfigrity level of no form - pusfigrity Healing as own reflection.**

ఒక రూపముగా లేని పస్ఫిగ్రిటీ లెవెల్ పస్ఫిగ్రిటీ హీలింగ్ స్వయంగా రిఫ్లెక్షన్ పొంది ఉన్నది.



**Halling after tracing goes to -Healing.This begins to work as second, to increase second grade.**

బొమ్మలో చూపిన హాలింగ్ అనే కడగట్టు రిఫ్లెక్షన్ స్థాయి లోగల స్థితులను 'ట్రేసింగ్' చేయుట వలన అనగా కనబడకుండా మూసి ఉన్న దానిని కనబడునట్లుగా చేయుట వలన హీలింగ్ అనే స్థాయి కనబడునట్లుగా చేయబడినది. ( మసకగా ఉన్న బొమ్మ పైన ఒక ట్రాన్స్పరెంట్ కాగితమును పెట్టి దానిమీద క్రింద ఉన్నదానిని ఉన్నది ఉన్నట్లుగా కనబడునట్లుగా చేయుటకు గీత మీద గీతను గీసినట్లుగా చేయుటను ట్రేసింగ్ అంటారు.) ఈ విధముగ మసకగా కనబడు హీలింగ్ కనబడునట్లు చేయబడినదియేంవఏశీఅ౦ గ్రేడ్. అనగా 100వ గ్రేడ్. ఈ గ్రేడ్ విశ్వములో కనబడి కనబడనట్లుగా ఉండి పనిచేయుచున్నది. 10 గ్రేడ్ పని చేసినట్లుగా 100వ గ్రేడ్ విశ్వములో పని చేయుట లేదని చెప్పుట జరుగుచున్నది.

అనగా 100వ గ్రేడును ట్రేసింగ్ చేయుట వలన అది మరి కొంత చిక్కబడినది. చిక్కబడుటకు అది మరికొంత డెన్స్ అగుటకు దానికి వత్తిడి ఇవ్వబడినది. ఈ విధముగ వత్తిడి కలిగించి కనబడునట్లు చేయుటనే ట్రేసింగ్ అంటారు.

(మనయోగములో ఈ విశ్వములో ఉన్న గ్రేడులనేకాక, విశ్వాతీతముగ ఉన్న గ్రేడులను కూడా పనిచేయించుట జరుగును.

అతి తక్కువ సామర్థ్యపు ఫోర్సు, త్వరగా అందుబాటులోనికి వచ్చు ఫోర్సు. సామాన్యముగ ఏప్రాణ శక్తి అందుట వలన శారీరక మానసిక ఇబ్బందులు తొలగునో అట్టి 10వ గ్రేడ్ ప్రాణ శక్తి అందించుట కొరకు మాస్టరుగారు కూల్డెన్ నేమ్ ను ఇచ్చి ఉన్నారు. కూల్డెన్ నేమ్ వలన మనము 10వ గ్రేడ్ ఫాల్స్‌ను పొంది మనలో గల యాక్టివిటీకి ఉత్సాహమును కలిగించి మనలో గల ప్రాబ్లమ్స్ ను తొలగించు కొనవచ్చును. ఇది డబుల్ రిన్ నుండి వచ్చు ఫోర్స్.

అనగా ఉయ్ లెవెల్ నుండి వచ్చు ఫోర్సు. ఇది కాస్మిక్ లెవెల్ గుడ్ నుండి ఉయ్ లెవెల్ కు డైరెక్ట్ గా వచ్చు ఫోర్స్. అందు వలననే , +<Šÿ Ë కాస్మిక్ లెవెల్ లో గల హీలింగ్ ప్రాపర్టీస్ ఉంటవి. అనగా స్వస్థత చేకూర్చు ఆవరణ నుండి డైరెక్ట్ లైన్ లో ఆ స్వస్థత చేకూర్చు లక్షణములను మన ఉయ్ లెవెల్ నుండి గ్రహించుట వలన ఎలాంటి ప్రాబ్లెమ్ నయినా సులువుగా తొలగించును. ఆ నేమ్ నకు ఇంత సామర్థ్యము ఉన్నదని ఈ పద విశ్లేషణల వలన అర్థమగుచున్నది. మనయోగములో అంత కంటే గొప్ప ఫోర్స్‌లను పని చేయించు పరిస్థితి ఉన్నను వాటిని వాడకుండా కేవలము 10వ గ్రేడ్ ఫోర్స్ నే వాడుట లో గల ఆంతర్యము ఇప్పుడు అర్థమగుచున్నది. 10వ లెవెల్ ఫాల్స్ జీవాంశ లేక టెండర్ ఫారమ్ యొక్క బాధలను హీల్ చేస్తుంది. హౌలింగ్ లెవెల్ కు పైన ఉన్న హీలింగ్ పర్మెనెంట్ లెవెల్ శాశ్వత స్వస్థతను కలిగిస్తుంది.)

**The periods it took - ten lakhs hundred thousand millions of millions to become as seconds.**

ఆదిలో ఉన్న మొదటి ఆవరణ తన కేంద్రములో తన స్వభావ ద్రవ్యరాశిని పెపొందించుకొనచూ దానిని 100వ గ్రేడు కు తీసుకు రావలయుననిన అది

"10 లక్షల వంద వేల మిలియన్స్ మిలియన్స్ పిరియడ్స్" పట్టును. అని మాస్టరుగారు చెప్పినారు.

**To radiate, Pusfigrity should be radiated.**

100వ గ్రేడ్ విశ్వములో ప్రకాశించుటకు పస్‌ఫిగ్రిటీ నుండియే ప్రకాశము ప్రకాశింపవలయును. అది దాని వెనుక సూక్ష్మ స్థితిగా ఉన్న గ్రేడ్ యొక్క ప్రకాశము వలన ప్రకాశించుచున్నది.

**Leprus, lieburf, pusfigrity converted sevregrity, pure memory touch, howling greatest co-rag.**



**Pusfigrity is to become into SEVERGRITY. It thus happens to be deposited any where. It will come at once as Temples and it will be Severigrity as souls with great powers.**

**In pure memory, if touched by the Pusfigrity with quill it will become as CORAG from one degree to another degree and its entire memorandum is filled. (Notes dated 1-4-1922.)**

పై వాక్యములను బట్టి పస్‌ఫిగ్రిటీ కంటే ముందు ఇంక రెండు స్థితులు కలవని మనకు అర్థమగుచున్నది. అవి "లెప్రస్", "లైబర్ఫ్". ఇక్కడ లెప్రస్, లైబర్ఫ్, పస్‌ఫిగ్రిటీ, సెవర్‌గ్రిటీ అనే పదములను వాడినారు. వీటి అర్థము తెలుసు కొనవలయును.

**Leprus = leprous =**

**Lep = leap = that jumps for betterment =**

**rus = ruse = trick intended =** యుక్తి లేక కుయుక్తి తలంపులతో

**Leprus =** యుక్తి తో ఒక స్థాయి నుండి ఇంకొక స్థాయికి తన ఉన్నతి కొరకు గెంతు స్వభావముగల స్థితి.

**lie =** అబద్ధము; నిజము కాని

**burf = burgh =** పురము

**lieburf =** అది ఒక పురమే కాని నిజము కాని పురము. బ్రహ్మ పురియే నిజమయిన పురము.

**pusfigrity = pus - fig - rit -ee**

**pus =** రసిక - రోగము అస్వస్థతకు చిహ్నము - రసిక అనుటలో అర్థము అది రోగము ఉన్నంత వరకు ప్రవిస్తూ ఉంటుంది.

**fig = a fruit of many seeds =** ఏన్నో విత్తనములు గా ఇండివిడ్యువల్ అస్థిత్వ బీజములను కలిగి ఉన్నటువంటిది.(దానిమ్మపండు లాగా)

**rit = slit = split** అయ్యేది, జారుతూ జరిగేది

**-ee** = మానవీకరించుట ఒక జ్ఞానవంత రూప స్థితిని పొంది ఉ ండుట

**pusfigrity** = అన్వన్థతతో ఉండి తన అన్వన్థతను తొలగించుకొనుటకు నిరంతరము అస్వస్థ చిహ్నములను ప్రవిస్తూ అనేక ఇండివిడ్యువల్స్ బీజములుగా ఉండి అక్కడినుండి జారునవిగా ఉన్నను అవి అన్నీకలిసి ఒక జ్ఞానవంత రూపముగ ఉన్న స్థితి ని "పస్‌ఫిగ్రిటీ" అన్నారు. దీనినే విశ్వము లేక విశ్వాధిపతి లేక మనువు అనవచ్చును.

**sevregrity =sevre - grit - ee**

**sevre =sever = to detach =** విభజించుటకు వీలుగ ఉన్న

**grit = hard particles =** ఇంకనూ విభజించవీలుగల గట్టి పదార్థము

-వవ ౹ మానవీకరించుట; ఒక జ్ఞానవంత రూప స్థితిని పొంది ఉ ండుట

**sevregrity** = ఇంకనూ విభజించ వీలుగల గట్టి పదార్థములు (ఇసుక మాదిరి) గల రాశిని ఒక జ్ఞానవంత ఏక ఆవరణగా ఉ న్నటువంటిది. అనగా అది విడగొట్ట వీలు గల గట్టి పదార్థముల రాశి, ఆ రాశిలోని ప్రతి పదార్థము మరల విడగొట్ట వీలు కలిగినటువంటివి.

**Leprus, lieburf, pusfigrity converted sevregrity, pure memory touch, howling greatest co-rag.**

**co-rag** = పైన "సెవరెగ్రిటీ" లోని పదార్థములను చిందర వందర చేసి ఒకచోటనే కలిసి ఉండేటట్లుగ చేయుట

యుక్తి తో ఒక స్థాయి నుండి ఇంకొక స్థాయికి తన ఉన్నతి కొరకు గెంతు స్వభావముగల స్థితి గల దానిని, అది ఒక అబద్ధపు పురముగా నున్నదానిని, తనలోని అస్వస్థతను తొలగించుకొనుటకు



నిరంతరము అస్వస్థ చిహ్నములను ప్రవిస్తూ అనేక ఇండివిడ్యువల్స్ బీజములుగా ఉండి అక్కడినుండి జారునవిగా ఉన్నను అవి అన్నీకలిసి ఒక జ్ఞానవంత రూపముగ ఉన్న స్థితిని, అది విడగొట్ట వీలు గల గట్టి పదార్థముల రాశిని, ఆ రాశిలోని ప్రతి పదార్థము మరల విడగొట్ట వీలు కలిగినటువంటివి దానిని, ప్యూర్ మెమరీ టచ్ వలన దానిని చిందర వందర చేసి ఒకచోటనే కలిసి ఉండేటట్లుగ గ్రేటెస్ట్ చేసినది.

**Pusfigrity is to become into SEVREGRITY. It thus happens to be deposited any where. It will come at once as Temples and it will be Severgrity as souls with great powers.**

ఆవిధముగా "పస్‌ఫిగ్రిటీ" , "సెవర్‌గ్రిటీ" అయినది. అనగా ఇండివిడ్యుల్ బీజములు కలగా పులగముగ కలిసి ఉన్న ఆవరణ, విడి విడి బీజములుగా ఉన్న ఒక ఆవరణ అయినది.

ఆవిధముగా ఆ ఆవరణకు ఎక్కడయినను వాటిని (ఆ ఇండివిడ్యువల్ అస్థిత్వములను) నిక్షిప్తము చేయగల స్థితి వచ్చినది. ఆ స్థితి వలన దానిలో గల విత్తనములలాంటి బీజములు టెంపుల్స్ (స్టబిలిటీలు)గా విశ్వములో వేటికవిగా ఉండునవిగా వచ్చినవి. ఈ విశ్వములో జీవ బీజములు వచ్చుటకు కారణము పస్‌ఫిగ్రిటీయే. ఆ విధముగ వచ్చిన టెంపుల్స్ "సెవర్‌గ్రిటీ" లక్షణమును కలిగి ఉ న్నవి. అనగా ఆ విధముగ వచ్చిన స్టెబిలిటీలు అనంత శక్తితో తమను తాము అనేక లెవెల్స్‌గా విడగొట్టుకొని తమలోని అస్వస్థ స్థితులను తొలగించుకొనుటకు "సోల్స్" గా జీవావరణలను ఏర్పరచు కొనినవి.

ఇక్కడ టెంపుల్స్ గా మారినవి అని అనుట జరిగినది. టెంపుల్స్ గురించి మాస్టర్స్ నోట్స్ వాల్యూమ్-4 లో 7-5-1922 న ఈ క్రింది విధముగ చెప్పుట జరిగినది.

**The stability that came to a memo work and returned to the quill is called Impression or Himple**

**That which is in form of compression to come as stability is called Temple.**

"మెమో" వర్కు లో ఉండి అనగా ఒక మెమొరాండమ్ లో ఉండి అనగా ఒక జాతక చక్రముతో పని చేసి ఆ పని పూర్తి అయిన తరువాత క్విల్ కు రిపోర్ట్ చేయు నప్పుడు దానిని "హింపుల్" అని అంటారు. "హింపుల్" గా ఉన్నప్పుడు అది గత జన్మలో తను పొందిన అనుభవములను అనుభూతి ముద్రలుగా (ఇంప్రెషన్స్‌గా) కలిగి ఉంటుంది. ఆ అనుభవ ముద్రలతో మరల కుదించబడి ఒక స్టెబిలిటీగా (ఒక జీవాత్మగా) టెంపుల్ గా ఏర్పడుతుంది. ఇది రాశి చక్రములో నక్షత్రములో ఒక పాద ఆవరణను ఒక క్విల్ గా చేసుకొని జన్మ పరంపరను కొనసాగించును.

పైన చెప్పిన విధముగా "పన్‌ఫిగ్రిటీ" అనేక ఇండివిడ్యువల్స్‌కు ఒక స్థావరముగా ఉన్నది. మరి ఈ స్థావరమునకు ఆ ఇండివిడ్యువల్ బీజములు ఏవిధముగ వచ్చినవి. పన్‌ఫిగ్రిటీయే దీనికి మూల స్థితియా? కాదు. పన్‌ఫిగ్రిటీకి ముందు కొన్ని స్థితులు ఉన్నవి. వాటిని గురించి మాస్టర్స్ నోట్స్ వాల్యూమ్-4 లో వివరించుట జరిగినది.

ఒక "టెంపుల్" యొక్క అప్ వర్డ్ జర్నీ (ఆధ్యాత్మిక పురోగమన గతి) 'క్విల్స్' ని దాటి చివరగా "హీలింగ్ పర్మెనెంట్" స్థితికి చేరిన తరువాత ఆ ఇండివిడ్యువల్ అక్కడ ప్రాసెన్ అయి నిత్యనివాస సత్యలోక ప్రాప్తిని పొందుతుంది.

మనము ఈ యోగము చేయుచున్నాము అనిన ప్రతి నామము ద్వారా ఆ నామమునకు నిర్దేశించిన కాల ప్రమాణమును ప్రాసెస్ లో గడుపుదుము. దానినే మనము ప్రాసెస్ చేయుచున్నాము అని అంటాము. అనగా మనకు మూలము అయిన స్థితిని ఆ ప్రాసెస్ కాలములో ఆ నామము ద్వారా "క్లీన్" చేయుచున్నాము అని అర్థము. ఆ టైమ్ లో మనము పొందిన అనుభవముల ద్వారా మన అంతరము ప్రాసెన్ అయి పరిశుద్ధమయినదని అర్థము.



# మిత్ర వాక్యములు

♦ మేఘములు తెర వలె సూర్యుని మరుగు పరచి వాని వెలుగును ఆటంక పరచునట్లు, రోగము, మనోవ్యాకులత, నిరాశ అనేమేఘములు యోగాభ్యాసమనే మార్గమును అడ్డగించును.అట్టి స్థితియందు సైతము నీ ధ్యానమును వీడరాదు. నిరాశా రోగములనెడు పిల్లమేఘములు కొద్దికాలము లోపలనే విచ్చిపోవును. నీవొక దినమైనను భోజనము మాని యుండనట్లు ఒక దినమైనను నీవు ధ్యానాభ్యాసమును విడువరాదు. నీ మనస్సెల్లప్పుడునూ నిన్ను మోసగించి నీ అభ్యాసము నుండి నిన్ను మరల్చుటకై కనిపెట్టుకొని యుండును. నీ మనస్సు నుండి వెలువడు కీచుమను కఠిన ధ్వనిని లక్ష్యము చేయకుము. మనోహరమగునట్టియు, శాంతమగునట్టియు నీ అంతరాత్మ బోధలను పాటింపుము.

♦ నల్లమందు, సారాయి మొదలగునవి కొన్ని గంటల కాలము వరకు మత్తు కలిగించు విధముగ ప్రతి దినము అరగంట సేపటివరకు నీవు భగవత్‌ధ్యానము చేసికొనినచో అట్టి క్రమమగు భగవధ్యానమువలన కొన్ని గంటల వరకు భగవత్ మహిమల యందు లీనవై వైమరచి యుందువు(సమాధియందుందువు). గనుక నీవు భగవధ్యానము చేసుకొనుట యందెప్పుడునూ క్రమము తప్పకుము.

♦ యోగాభ్యాసమునకు సోమరితనము (ఆలస్యము) మనోచాంచల్యత ఈ రెండునూ గొప్ప అంతరాయములు. తేలికయగు సాత్వికాహారము సోమరితనమును బాపును. మితిమీరి భుజింపకుము. యోగాభ్యాసమునకు ఘోరశత్రువులగు పశువాంఛ(కామము), అత్యాశ యనెడు అంతరాయముల తోడ పోరాడుము. శరీరమును, మనస్సును ఇంద్రియములనుఅదుపునందుంచుము, క్రమశిక్షణయందుంచుము. ప్రాపంచిక విషయములనుండి విముఖుడవై ఉత్తమాసనమున కూర్చొని, మనసునేకాగ్రతయందుంచి భగవధ్యాన పరాయణుడవై నిన్ను నీవు తెలుసుకొనుము. సత్యానుభవమును పొందుము.

సేకరణ సవరణ

జె. నారాయణమూర్తి

# మాస్టర్స్ బర్త్ డే కాన్ఫరెన్స్ -సాధనా సమావేశములు

మాస్టర్ సి.వి.వి. గారి జన్మదిన సందర్భముగా పిడుగురాళ్ళ యోగా స్కూలులో శ్రావణ పౌర్ణమి మరియు పాడ్యమి ధనిష్టా నక్షత్రములు అయిన ఆగస్ట్ 10, 11 తేదీలలో యోగ సాధకుల సమావేశము జరిగినది. షుమారు 85 మంది సాధకులు సాధనలో పాల్గొనిరి.

మొదటి రోజు అయిన పౌర్ణమి రోజున ఉదయము 9 గంటలకు సమావేశము మొదలయినది. 9గంటల నుండి 10 గంటలవరకు హెల్త్ నేమ్స్ చేసినాము. 10 గంటల నుండి 11 గంటల వరకు రాశి కోర్స్ చేయుట జరిగినది. మధ్యాహ్నము 12 గంటలకు మెరిడియన్ ప్రాక్టీస్ చేసినాము. 12-20 ని॥ల నుండి పరబ్రహ్మము నుండి స్థూల శరీరము వరకు గల మానవ రూప నిర్మాణము అనేక లెవెల్స్‌లో ఉన్న స్థితిని గురించి వివరించుట జరిగినది. రేపు చేయబోవు మాస్టర్స్ రెగ్యులేషన్స్ ఎక్కడ పనిచేయును, అవి పని చేయుట వలన ఏమి జరుగుతుంది అనే విషయములను చర్చించుట జరిగినది. రాత్రి 7గంటల నుండి గం.8-15 వరకు పౌర్ణమి కోర్స్ చేసినాము.

11వ తారీఖున ఉదయము 8 గం॥ల నుండి రాత్రి 8-20 ని॥ల వరకు మూన్ డిస్చార్జి కోర్స్ ప్రతి గంటకు ఒక సారి ఒక నామము చొప్పున 20 ని॥లు ప్రాక్టీస్ చేసినాము. ప్రతి నామమునకు గల భావమును ముందుగా వివరించి ఆ విషయములను విచారిస్తూ సాధన సమయమున అబ్జర్వ్ చేయు విధముగ సాధన విధానమును చేయుట జరిగినది.

11వ తారీఖున ప్రతి నామమునకు మధ్య విరామ సమయము 30 ని॥ల కంటే లేదు కావున సాధకులందరికీ కాఫీ, టిఫిన్, భోజన ఏర్పాట్లు ఆశ్రమములోనే చేయుట జరిగినది.

10వ తారీఖున చెప్పిన విషయములను, 11వ తారీఖున ప్రతి నామమును వివరించిన వివరములను రాబోవు సంచికలో ఇవ్వగలము.



# మా గురుదేవులు - మాస్టర్ జె.కె.యమ్.

జానపాటి నారాయణమూర్తి

గతసంచిక తరువాయి . . . . . .

ఒంగోలు మాష్టరుగారు పిడుగురాళ్ళ పంతులుగారికి పిడుగురాళ్ళ యోగా స్కూలు బాధ్యతలు ఒప్పచెప్పిన సమయములో పిడుగురాళ్ళ లో ఉన్న సాధకులందరూ పంతులుగారి వద్ద చేరిన వారు కాకపోయినా ఒంగోలు మాష్టరుగారి మాట మీద విశ్వాసము ఉంచి పంతులుగారిని అనుసరించి యోగమును చేసుకొనిరి. ప్రతి సాధకుడు పంతులుగారిలో మాష్టరుగారు ఉండి నడుపుచున్నట్లుగ అనుభవపూర్వకముగా తెలుసుకొని పంతులుగారియెడ గౌరవ మర్యాదలతో ఉండిరి. దీనికి కారణము సాధకుల యోగ క్షేమములు పంతులుగారికి చెప్పుకొనుట అవి పరిష్కారమగుట అనే ప్రక్రియ యోగా స్కూలులో జరుగుటయే. అందువలన పంతులుగారి వలన యోగ ప్రక్రియ జరుగుచున్నదనే అభిప్రాయమునకు ఇక్కడి సాధకులు అందరూ వచ్చుట వలననే పిడుగురాళ్ళలో యోగా స్కూలు నిలబడినది. అప్పుడు పిడుగురాళ్ళలో పంతులుగారివద్ద చేరిన వారు, ఒంగోలు మాష్టరుగారివద్ద చేరిన వారు అనే భేదము పోయినది.

అదేవిధముగ పిడుగురాళ్ళ పంతులుగారి తరువాత జె.కె.యం.గారు యోగా స్కూలు బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా ఇక్కడి సాధకులకు పూర్వము విధముగనే యోగ ప్రక్రియ అందరిలో కొనసాగుట అందరు సాధకులు ప్రతి విషయమును జె.కె.యం. గారిని సంప్రదించుట యోగ అనుభూతిని పూర్వ విధముగనే పొందుట జరిగినది. వీరు 1960 నుండి పిడుగురాళ్ళ యోగా స్కూలులో కాన్ఫరెన్సులు నిర్వ హించుట యోగ సాధకులకు ఇక్కడి విధానము ప్రకారము ఇనిసియేషన్ ఇచ్చుట కొత్తగా జేరిన వారిచే యోగ సాధన

చేయించుట వారికి అవసరమైన కోర్సులను ఒక క్రమ విధానములో ఇచ్చి చేయించుట యోగ పరమైన గైడెన్స్ ఇచ్చుట అనే విధానము జరుగుచునే ఉన్నది.

జె.కె.యం.గారితో వారి శిష్యులకు గల అనుభవములు వరుసగా వ్రాయ తలపెట్టితిమి. వారి అనుభవములను మాకు తెలియ చేసిన ప్రచురించెదము.

ముందుగా అక్కిరాజు అచ్యుత రామశర్మగారి అనుభవములను ఈ క్రింద ఇచ్చుచున్నాము.

**గురువుగారి గురించి** (-అ.అ.రామశర్మ)

MJKM నమస్కారమ్

ఈమధ్య నారాయణమూర్తి నన్ను గురువుగారి గురించి ఏదైనా రాసి పంపవలయును అని కోరియున్నారు. 18 తా. 2013న రామచంద్రరావు గారింట్లో JKMగారి పుట్టిన రోజును వారి శిష్యులు నిర్వహించుకున్నారు. నేను కొన్ని కారణముల వలన వెళ్లలేకపోయాను. అందుకని నాకు తోచినది నచ్చినది అయిన గురువుగారి గురించి రాయుటకు ప్రయత్నిస్తాను.

నేను జన్మతహ: మాస్టరుగారి యోగంలో మాస్టర్ ఎమ్‌బిఎస్‌గారి వద్ద యోగంలో చేరిన అక్కిరాజు స్వయం ప్రకాశరావు, సీతమ్మగర్ల ప్రథమ సంతానాన్ని. అందుచేతనే నాకు యోగం పట్ల అభిలాష కలగటం జరిగి ఉంటుంది. నేను చిన్నతనంలో మా నాన్న, అమ్మతో 10 సంవత్సరముల వయస్సులో ఇప్పుడున్న ఎమ్‌బిఎస్‌గారి శాంతిభవనంలో వారు ప్రార్థన చేస్తుంటే బయట ఆడుకుంటుండే వాళ్లము. నాతో పాటు నారాయణమూర్తి, లలితమ్మ, నాగంజనేయులు ఉండేవారు. తరువాత కాలంతోపాటు మా నాన్నగారు గతించటంతో (1961) నేను పిడిజిఎల్ వదిలి ఎన్ఆర్‌టి వెళ్లటం జరిగింది. మా అమ్మగారు యోగం చేస్తుంటే నేను కూర్చుండే వాణ్ణి. వారికి ఎమ్‌బిఎస్‌గారంటే చాలా శ్రద్ధగా ఉండేది. వారి మాటే వారికి యోగం. తరువాత



నా చదువు అంతా ఎన్ఆర్‌టిలో జరిగింది. ఉద్యోగ నిమిత్తం సూళ్లూరుపేట వెళ్లాను. తరువాత నేను శార్వారిగారి పుస్తకం చూసి వారి వద్ద ఇనిషియేషన్ తీసుకున్నాను. తరువాత మంగళగిరిలో కొత్తా రామకోటయ్యగారు ప్రభాకరశాస్త్రిగారి జన్మదినోత్సవం జరుపుతుంటే వెళ్లాను. అక్కడకు అక్కిరాజు వెంకటేశ్వరరావు వక్తగా వచ్చారు. వారు నన్ను చూసి నీవు పిడుగురాళ్లలో ఉండగా ఎందుకు అక్కడకు వెళ్లలేదు. అక్కడకు వెళ్లు అన్నారు. నాకు సరైన సంతృప్తి కలగకపోవటంతో అటూ ఇటూ తిరుగుతున్నాను అని చెప్పాను. తరువాత 1986లో నాకు తలంతా దిమ్ముగా ఉండేది. ఏది తిన్నా కడుపులో మంటగా ఎసిడిటిగా ఉంది. డాక్టర్లు కారం వాడవద్దు అన్నారు. ఆ దశలో నేను జెకెఎమ్‌గారిని కలిశాను వారు తలంతా బరువుగా ఉండటం ఎడ్జస్ట్‌మెంట్స్ జరుగుతున్నప్పుడు అలాగే ఉంటుంది పిడుగురాళ్లలో 1986 డిసెంబరు కాన్ఫెరెన్స్‌కు రమ్మన్నారు. నేను సరేనని వెళ్లాను. జనవరి 1- 1987 నేను, హనుమంతరావు టీచర్ , అలాగే రెడ్డిగారు (తుమ్మల చెరువు) ఒకేసారి చేరాము. వారు మమ్ములను తల స్నానం చేసి ఒక పుస్తకం తీసుకుని రమ్మనమన్నారు. నేను అలాగేనని వెళ్లాను. ఇప్పుడున్న శాంతిభవనంలో ఉ. 5-45కు వెళ్లాము. కొత్తగా యోగంలో చేరగోరే వారు లేచి నిలుచొని చేతులు క్రింద ఉంచి ప్రార్థన చెప్పేటప్పుడు నమస్కరించి మరలా ప్రార్థన అయిన తరువాత చేతులు క్రిందకు దించి ఉంచమన్నారు. అలాగే శరీరంలో వచ్చే చలనాలను నిరోధించవద్దు అన్నారు. బాగా ఉంది అనుకొని కళ్లు మూసికొని ప్రార్థనను ఆలకించుచున్నాను. “పరమాత్మా పరబ్రహ్మ..... నమస్కారం అని చెప్పారు. ఇంకేముంది నా రెండు చేతులు వాటంతటవే స్వ ప్రయత్నము లేక నమస్కారముద్ర మరియు ముందుకు వెనుకకు వచ్చినవి. అలా 30 ని. జరిగినది. నాకు చాలా ఆశ్చర్యము కల్గినది. మన ప్రయత్నము లేక చేతులు ఉలా లేపగల్గాను అని ఆశ్చర్యము కలిగినది. ప్రార్థన అయిపోయినది. ఇలా 3 పూటలు చెప్పారు. తరువాత యోగం, మాస్టరు ఎడ్జస్ట్‌మెంట్స్, నెంబరు-1

3 రౌండ్స్ చేసుకొమ్మనమని చెప్పారు. అలాగే చేసుకొనుచున్నాను.

నాకున్న ఎసిడిటి గురించి వారితో చెప్పగా ప్రేయర్ ఇచ్చి చేసుకొమ్మనమని చెప్పారు. నిజంగా ఆశ్చర్యము మూడు పూటలా బ్రీథింగ్‌తో తగ్గిపోయినది. నేను మామూలుగానే భోజనము చేయగలుగుచున్నాను. ఈ విషయం వారికి చెబితే వారు నవ్వి ఊరుకున్నారు.

ఇంకొక రోజున వారు నన్ను వారి కాలి చూపుడు వేలు నా చేతితో పట్టుకొని ప్రార్థన చేసుకొమ్మనమని చెప్పారు. నాకుఅగ్నిని పట్టుకొన్నట్లు అనిపించింది. ప్రార్థన తరువాత ఎలా ఉంది అన్నారు. అంతా చెప్పాను. రెక్టిఫికేషన్ జరిగింది అన్నారు. ఆ రోజులలో వారితో మాట్లాడాలన్నా చాలా బెరుగ్గా ఉండేది. నేను ఏ విషయం ఎక్కువగా మాట్లాడేవాడిని కాదు. వారే నన్ను పిలిచి నీవు ఈ విషయం అడిగావు అని సమాధానం చెప్పేవారు. విచిత్రం ఆ సమాధానం చాలామందికి సరిపోయేది. నాకు వారితో మాట్లాడలేనప్పుడు అమ్మగారి ద్వారా చెప్పేవాడిని. 'ఏమయ్యా రికమండేషన్ స్ట్రాంగ్‌దే తెచ్చావే, అలాగా' అనేవారు.

నాకు నా జీవితంలో చాలా కష్టమైన కాలంలో నేను వారితో గదిలో కూర్చునేవాడిని మౌనంగా. వారే నా సమస్యకు పరిష్కారం చెప్పేవారు. వారు దివ్యదృష్టి కలవారు. వారు శిష్యుల ఎడ చాలా దయగా ఉండేవారు. నాకు ఒకసారి కడుపులో ఆపరేషన్ అయినది. నా ఆర్థిక పరిస్థితి బాగోలేక ఎవ్వరు హాస్పిటల్‌కు రాని స్థితిలో జెకెఎమ్‌గారు, ఆదిలక్ష్మమ్మగారు రిక్షాలో నా వద్దకు వచ్చి ధైర్యము చెప్పి వెళ్లారు. తరువాత డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లేటప్పుడు అమ్మగారింటికి వెళ్లి చెప్పి పోదామని వెళ్లాను అమ్మగారు వేడివేడి ఇడ్లి పెట్టారు. తినవయ్యా ఏమికాదు అని ధైర్యాన్ని ఇచ్చారు.

వారితో నా సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అనుభవాలున్నాయి. వారు ఉ. 7-00లకు అడితికి వెళ్లేవారు, మళ్లీ 1-00 గం. భోజనానికి వచ్చి 4-00 గం. వెళ్లి రాత్రి 9-00 వచ్చేవారు. నేను సాయంత్రం ప్రార్థనకు అడతికి వెళ్లేవాడిని



వారితో 5-45 కాగానే గది తలుపులు వేసి వ్యాపారాన్ని ఆపేవారు. తిరిగి ప్రార్థన అనంతరం 6-30కు తలుపులు తీసేవారు. అది వారి సిన్సియారిటి. వారింట ఎప్పుడు రాజాజీగారి భగవద్గీత టేబుల్‌పై ఉండేది. ఒకసారి నేను ఏమండి ఈ యోగం చేస్తూ మధ్యలో చేయలేక ఉన్నవాడి సంగతి ఏమిటి అండీ? అని అడగగా 'ఏమీకాదు వారు యోగభ్రష్టులు కారు. వారు మరుజన్మలో యోగా లబ్దిపొందుతారు. వారిని మాష్టరుగారు తప్పక ఉద్ధరిస్తారు' అని చెప్పి భగవద్గీత శ్లోకం చెప్పేవారు. వారికి భగవద్గీత శ్లోకాలు బాగా వచ్చును.

వారు అడితిలో ఉండి వారి వద్ద వచ్చే వారికి ఏవైనా భౌతిక బాధలు ఉంటే వారు రాగి తాయిత్తు ఇచ్చి వారిని కట్టుకొమ్మనేవారు. వారికి చాలా రుగ్మతలు తగ్గేవి. ఇలా ఉండేది వారి గైడెన్స్.

ఒకసారి వారింటికి పద్మనాభులు, నరసింహులు అనే సాధకులు (వీరు దాచేపల్లిలో ఉండేవారు. ఎమ్‌బిఎస్‌గారి శిష్యులు) తరచుగా వీరింటికి వచ్చేవారు. వారు పల్లెటూరివాళ్లు కావడంవల్ల మాటతీరు ఒకరకంగా ఉండేది. వారిని చూసి నేను నవ్వితే ఏమయ్యా వారు ఎవ్వరనుకున్నావు మహాయోగులు. వారిని గురించిమనం హేళనగా మాట్లాడరాదు. అలాగే ఈ యోగంలో చేరేవారందరు పూర్వజన్మలలో ఏదో ఒక సాంప్రదాయంలో అత్యున్నత స్థితి పొందినవారే అని చెప్పేవారు. ఒకసారి జెకెఎమ్‌గారు చెప్పారు- శాంతిభవనంలో ఎమ్‌బిఎస్‌గారి కాలంలో వారు ప్రార్థన చేస్తుండగా అంతా బోడిగుండుతో కాషాయ వస్త్రాలతో కనబడుతున్నట్లుగా కనిపించిందట. వారు ఎమ్‌బిఎస్‌గారిని అడగగా పూర్వజన్మలో వారంత రామకృష్ణుని శిష్యులు అని చెప్పారు.

జెకెఎమ్‌గారు ఎప్పుడూ మా గురువుగారు ఇలా చెప్పారు. నేను అలాగే చేస్తాను, మీరూ చేయండి అని చెప్పేవారు.

వారికి ఒకసారి టెన్షన్‌తో ఉన్నప్పుడు వారు 'శర్మా! నీవు నన్ను లేపగలవా' అని అన్నారు. నేను లేపబోవగా వారు బరువుగా నున్నారు. వారు 'ఏమయ్యా నేను నరసింహ అవతారం మీరంతా నా పరివారం' అని చెప్పారు. వారు నాతో

యోగా విషయాలు చాలా తక్కువగా చెప్పేవారు. బహుశా నా జ్ఞానం సరిపోదేమో అనుకుంటాను. ఒకసారి నన్ను నీ పేరేంటని అడిగారు. అచ్యుతరామశర్మ అని చెప్పాను. 'అయితే నీవు ఈ యోగాన్ని వదిలి పెడతావా ఏమి అని- అయినా నేను నిన్ను వదిలి పెట్టనివ్వను' అని చెప్పారు.

జెకెఎమ్‌గారి ప్రార్థన గదిలో మేము ఇరువురమే ఉండగా నేను మాస్టరుగారు కనీసం 10 మంది అయినా లేకపోతే ఎలా అని అనిపించింది నా మనస్సులో. వారు నాతో శర్మా: నా పాత మిత్రులు, నా గురువుగారు ఎమ్‌బిఎస్‌గారు ప్రార్థన చేసుకోవటానికి ఇక్కడకు వస్తుంటారు అని అన్నారు. వారి గదిలో ఎమ్‌ఎన్‌గారి ప్రేయర్ హాల్ ఫొటో ఉన్నది. నన్ను చూడమన్నారు. ఆ ఫొటోలో ఏమి ఉన్నది అని వారు మామూలుగా అన్నారు. ఎమ్‌ఎన్‌గారు, వారి సతీమణి, మాస్టరుగారి ఫొటో అని అన్నాను. వారు వెంటనే ఫొటో తెమ్మనమని దానిలోని ఒన్ టూ ఒన్ అని ఉన్నదానిని చూపించారు. ఒన్ అంటే ఆదిలో ఒక అణువుగా ఉన్నది. సృష్టి క్రమంలో రెండుగా ప్రకృతి, పురుషుడుగా మారి చివరకు మరలా ఒన్‌గా మారటం అని చెప్పారు. అదే 1 2 1 ప్రిన్సిపుల్ అని చెప్పారు. దాన్నే మనం నెం-1 చేయడానికి 121 సార్లు మాస్టరు నామాన్ని ఉచ్చరించడం అని చెప్పారు.

టెన్షన్‌లో ఉండగా వారు అన్ని లోకాలు వెళ్లినట్లుగా చెప్పేవారు. వారు బజార్లో నడుస్తున్నప్పుడు ఏదైనా కరెంటు తీగలు తగులుతాయేమోనని వంగి నడిచేవారు. వారి దేహం అంత ఎత్తుకు పెరిగేది.

వారి శిష్యులలోకెల్లా అగ్రగణ్యులు ఇరువురు. వారు నారాయణమూర్తి, శారద దంపతులు, రామచంద్రరావు, పద్మ దంపతులు. వారు గురువుగారిని మొదలు, చివరంతా కనిపెట్టుకుని వారి శిష్యరికంలో తరించారు. అందుకే నాకనిపిస్తుంది నీ పాద కమల సేవయు, నీ పాదార్చకులతోడి నెయ్యము అంటే వీరితో స్నేహము మాకు సదా ఉండుగాక అని నేను ప్రార్థనలో అనుకుంటుంటాను.

వారికి జపం అయిన తరువాత నన్ను కాళ్లను పట్టమనేవారు. నేను



తరచుగా చేస్తుండేవాడిని. వారి కాలుని రెండు చేతులతో తిప్పమనేవారు. నేను చేసేవాడిని. శరీరం బాగా వేడెక్కేది. ఒక్కొక్కసారి నలుగుపిండి పట్టించమనేవారు. తలను బాగా నూనెతో మర్ధన చేయమనేవారు. నన్ను వస్తాద్ అని పిలిచేవారు. నేను ఒకసారి వారితో ఏమండీ మాస్టర్స్ ఎంతమంది మేము ఎవరిని భావన చేయాలి అని అడిగాను. వారు దానికి మాస్టరు అంటే ఒక్కరే. వారు సివివినే అదే భావనతో ఉండు అన్నారు. నాకు ఇంకా సందేహంగా ఉంటే వారితో మరి మాస్టరు ఎమ్‌బిఎస్, మాస్టరు ఎమ్ ఎన్ అంటారు దేనికండి. ఒక్క మాస్టరు సివివి అని అనవచ్చుకదా అంటే శర్మా మీరు మాస్టరు సివివి అంటే వచ్చే వైబ్రేషన్ డైరెక్ట్‌గా తట్టుకోలేరు. మధ్య గురువుగారి సింబల్ రక్షణగా ఉంటుంది అదే గంగావతరణ అని చెప్పారు. మరలా వారే- మాస్టరు సివివి ప్రిన్సిపుల్ ఎమ్‌ఎన్‌గారి ద్వారా వర్కు చేసి ఎమ్‌ఎన్ సివివి అయినది అది ఎమ్‌ఎన్‌గారి శిష్యులకు నెం-1.

తరువాత సివివి ప్రిన్సిపుల్ ఎమ్‌బిఎస్‌గారిలో ఎమ్‌ఎన్‌గారి ద్వారా వర్కవుట్ అయినది. అందుకే ఎమ్‌బిఎస్‌ఎమ్‌ఎన్‌గా నెం-1 ఎమ్‌బిఎస్‌గారి శిష్యులకు నెం-1 అయినది అని చెప్పారు. కనుక ప్రార్థన సమయంలో మన దృష్టి సివివి స్వామిని 'ఆజ్ఞా' లో, గురువుగారిని హార్ట్‌లో చూడాలి అని చెప్పారు. వీరు ట్రీట్‌మెంట్ చేయటంలో సిద్ధహస్తులు. ఒకసారి మిద్దెలో (పిడిజిఎల్) ఒక 25 సంవత్సరాల వ్యక్తికి ఏదో మానసిక వ్యాధితో ఉంటే అతనిని వండుకొనమని వారు (దండపెడుతు) నారాయణమూర్తిని, రామచంద్రరావుగారిని అతనికి టచ్ ఇవ్వమన్నారు. అతని దేహము ఒక్క జర్కుతో ప్రక్కకు జరిగినది. అంత ఫోర్సు ఉపయోగించడము జరిగినది.

వీరు తన అనుయాయులతో చాలా ఆప్యాయంగా ఉండేవారు. ఆర్‌కెఎమ్‌గారితో వీరి సంభాషణలు చాలా గంభీరంగా వారి గురువుగారి గురించి మాట్లాడుకుంటుండేవారు. అలాగే గురువుగారి పుత్రుడు నాగరాజుగారన్నా ప్రత్యేకశ్రద్ధ. ఎమ్‌బిఎస్‌గారి కుటుంబసభ్యులు వీరిని బాబా అని పిలిచేవారు.

వీరు అమ్మగారి ఎదుట ఎంతో వినమ్రంగా చేతులుకట్టుకొని భక్తితో ఉండేవారు. యోగా స్కూలు విషయం ప్రతిదీ వీరికి చెప్పి చేసేవారు. ఇది వారు మనకు నేర్పిన గురుశుశ్రుష.

అలాగే వీరు చాలా చతుర సంభాషణతో మాట్లాడేవారు. వీరి శిష్యులలో నాగలింగాచారి అనేవారు ఉన్నారు. వీరు కొంచెం అమాయకంగా ఉండి వారు మంచి గురిగల శిష్యులు కాని యోగం చేయడంలో నాగాలు పెడుతుండేవారు. అందుకే వారు వీరిని నాగాలలింగాచారి అని పిలిచేవారు. ఒకసారి వారింటికి వారి నాన్నగారి ఆబ్దికమునకు భోక్త రాలేదు. నేను ఉదయం 6-00కు వెళ్లితే నన్ను ఉండమన్నారు. చాలా సందేహంలో ఒప్పుకున్నాను. కానీ నమస్కారం వద్దని నేనే నమస్కరించి వచ్చాను. వారు డ్యూటి చేసేటప్పుడు అలా ఉండకూడదు నాటకంలో పాత్రలాగే ఉండాలి అని చెప్పారు.

వీరి జీవితంలో అమ్మగారు ఆదిలక్ష్మమ్మగారు వీరికి ఎంతో అండదండగా ఉండేవారు. ఒకవిధంగా వారు లేకపోతే వీరు లేరు అనేవిధంగా. కానీ విధివశాత్తూ అమ్మగారు ముందు గతించారు. వారు ఒంటరి అయిపోయి బాధపడ్డారు. చివరి 5 సంవత్సరాలు హైదరాబాదులో వారి కూతురి ఇంట్లో, చివరలో రామచంద్రారావు ఇంట్లో ఉన్నారు. వీరు చివరి 3 సంవత్సరాలు వారికున్నదంతా రామచందర్రావుకు పంచి ఇచ్చారు. వారిచే అన్ని కోర్సులు చేయించారు. దానికి గుర్తుగా రామచంద్రరావుగారింట యోగసమావేశాలు జరుగుతుంటాయి. హైదరాబాదులో ఉన్న సాధకులు వస్తారు. వీరు భక్తిమార్గంలో వారిని అనుసరించారు. వీరు యోగా ఫ్రెండ్స్ సలహాలు ఇస్తూ వారిని యోగా వైపు మళ్లిస్తుంటారు. మరి యెకరు నారాయణమూర్తి. వీరు పిడుగురాళ్ల సెంటర్‌ను చాలా సమర్ధవంతంగా నిర్వహిస్తూ జ్ఞానమార్గం ద్వారా యోగ మార్గంలో పయనిస్తూ జెకెఎమ్‌గారి శిష్యులలో  అగ్రగణ్యులుగా జెకెఎమ్‌గారి వలెనే ఐడిజిఎల్ ప్రేయర్లను నేటికి కండక్ట్ చేస్తున్నారు. వీరి గురించి నాకు అనుభవాలు చాలా ఉన్నాయి.

-అ.అ.రామశర్మ



# వరంగల్ To పిడుగురాళ్ళ

ది.1-8-2014 నాడు మొదటి సారిగ వరంగల్ యోగా స్కూల్ నిర్వాహకులు గౌ.శ్రీదామరాజు వెంకట హనుమంతరావు గారు పిడుగురాళ్ళ యోగా స్కూలు లోని మాస్టర్ సి.వి.వి.గారి దివ్యపాదుకలను సందర్శించుట కొరకు సతీసమేతంగా విచ్చేసినారు. వీరు మద్యాహ్నం 2-30 గంటలకు విచ్చేసి సాయంత్రం జనరల్ ప్రాక్టీస్ లో పాల్గొని తరువాత జనరల్ ప్రాక్టీసుకు విచ్చేసిన షుమారు 50 మంది సాధకుల కోరిక మీద వారి నుద్దేశించి కొంత సేపు ఈ క్రింది విధంగా ప్రసంగించారు.

సమాజంలో ఆధ్యాత్మికపరులు ఎందరో ఉన్నా, అందులో ఆధ్యాత్మిక ఉన్నతిని కోరేవారు తక్కువ అని, అలాగే మన యోగంలో కూడా భౌతిపరమైన కోరికలు, అవసరాల గురించి సాధన చేసేవారే ఎక్కువ అని, ఉన్నతిని కోరి ఈ యోగం చేసే వారు తక్కువ అని అన్నారు. పరతత్వపు అవగాహన అక్ష్యంగా ఈ యోగం ఉన్నదని చెబుతూ, యోగ లక్ష్యం తెల్సుకొనిమాత్రమే ఈ యోగం చేసేవారు లక్ష్యం చేరుతారని అన్నారు.

ప్యూరిటీ కొసమే ఈ యోగమని అంటూ, వేదాలలో, ఉపనిషత్తులలో ముందు అమరత్వం, తర్వాతనే బ్రహ్మత్వం అనీ, రాక్షసులంతా అమరత్వం మాత్రమే కోరారని, కానీ ఈ యోగం కేవలం అమరత్వ సిద్ధి కోసం మాత్రమే కాదని ప్యూరిటీ సంపూర్ణంగా పొందిన తరువాతనే అమరత్వ సిద్ధి కల్గుతుందని అన్నారు.ఈ యోగం ద్వారా అన్నీ ఉన్న స్థితి ఏర్పడుతుందని అన్నారు.

మాస్టర్ సి.వి.వి.గారు కూడా ధ్యాన లక్ష్యం తెలుసుకునే ఈ ధ్యానం చేయండన్నారు. అనంతపురం జిల్లా 'కొత్తచెరువు' లో ఒక సాధకుడు అయ్యా నిత్యప్రార్ధనలో ఈ మనస్సును శరీరమును తమకు అర్పణము చేస్తున్నానని చెప్పుకోవాలా? ఒక రోజు చెప్పుకుంటే చాలదా అని అడిగారు. అందుకు శ్రీ హనుమంతరావుగారు, మనం అర్పణం చేశామంటున్నాము, మంచిదే, కానీ అర్పణ చేసిన దానిని వారు స్వీకరించినట్లు నిదర్శనమేది? వారు స్వీకరించినట్లు నిదర్శనాలు వచ్చునంతవరకు అలా ప్రార్థించవలసినదే అని అంటూ, శరీరం అనే రాగి పాత్రను రోజూ చింత పండుతో తొమితేనే మెరుపు కల్గి ఉండునట్లుగా, నిత్యమూ ఆ రకంగా ప్రార్ధన చేయడం ద్వారా మాత్రమే మనం ప్యూర్ చేయబడతామని చెప్పారు. శరీరానికి ఏకొంచెం ఎండ ఎక్కువైనా, చలి ఎక్కువైనాతట్టుకోలేని స్థితినుండి అతీతంగా

వెళ్ళగల్గినపుడే మనం దేహ భావనకు అతీతుల మైనట్లుగా తెల్సుకోవచ్చున్నారు.

గురువులు రెండు రకాలని, అంతర్గురువులు, బాహ్య గురువులని, అంతర్ గురువు ఆంతరంగికాభివృద్ధికి తోడ్పడతాడని, సాధకుడు, గురువు అబేధ్యులని, శ్రీ యం.యన్.గారు తమ శిష్యులతో నన్ను సి.వి.వి.గారు గైడ్ చేస్తే, నేను మిమ్ములను గైడ్ చేస్తున్నానని అన్నారని, అలాగే సి.వి.వి.గారు తనను యం.టి.ఏ. గైడ్ చేయటం చేత తను తన శిష్యులను గైడ్ చేస్తునట్లుగా చెప్పారన్నారు. బాహ్య గురువులు సాధకునితో స్థూలంగా ఉండేవారన్నారు.

గురువు ఏదో రూపంలో మన వెంటే ఉంటున్నా మన అజ్ఞానం చేత వారిని గుర్తించలేమన్నారు.

నమస్కారమనే దాన్ని విశ్లేషిస్తూ వారు తాను ఎవరికైనా నమస్కార మన్నప్పుడు నా మనస్సు ఆకారమే మీరు అని భావిస్తానని అన్నారు. ఎదుటి సాధకునిలో ఉండే బ్రహ్మనికి లేక గురువుకే నమస్కరిస్తున్నట్లు భావించి నమస్కరించాలి అని అన్నారు.

ఒక పర్యాయం వేటూరి ప్రభాకరశాస్త్రిగారింటికి శ్రీవిశ్వనాథ సత్యనారయణగారు వచ్చారని, ఆ సమయంలో శ్రీ ప్రభాకర శాస్త్రి గారు జ్వరంతో బాధపడుతున్నారని, మందులు వేసుకున్నావా? అని అడిగిన సత్యనారాయణ గారితో "ఆ టెలిగ్రామ్ ఇచ్చాను గురువుగారికి అన్నారని, ఆశ్చర్యపోతూ శ్రీ సత్యనారాయణ గారు జ్వరంవస్తే మందులు మింగకుండగా టెలిగ్రామ్ ఇవ్వటమేమిటి అని అన్నారని, , +ÔøËÆ+uø=Ð+ eÖdsŸ¥+‡ qT+& **'adjusted'** అని టెలిగ్రామ్ వచ్చినదని, వెంటనే శాస్త్రిగారి జ్వరం తగ్గిపోయిందని సత్యనారాయణగారు నిశ్చేష్టులైనారని తెలియచేశారు.

కనుక ఎంతో సీనియర్ సాధకులైన శ్రీహనుమంతరావుగారి ఆంతర్యం కూడా నిత్యం శ్రద్ధతో సాధనచేసే సాధకులు, ఈ యోగం ఎందుకొరకు ఆవిష్కరించ బడిందో యోగ లక్ష్యం ఏమిటో సంపూర్ణంగా గ్రహించే ప్రయత్నం చేసి ఆ దిశలో సాధన చేయటం ద్వారా అప్రయత్నంగా సాధకుని భౌతిక, ఆధ్యాత్మిక అవసరాలు నెరవేరతాయని, అందుకని ఆ ప్యూరిటీ లక్ష్యంగా మాస్టరుగారి లక్ష్యమైన అమరత్వసిద్ధిని సాధించ ప్రయత్నం చేస్తూ ఆసిద్ధి కొరకు జరుగుతున్న ఈ సత్యయోగ మహా యజ్ఞంలో అందరూ భాగస్వామ్యం వహించి మాస్టరుగారి కృపతో తరించాలని కోరారు.



# M.T.A. Letters
# Volum III

## Letter NO 19

గత సంచిక తరువాయి ....

**సా. 10-00** **కుంభకోణము** **21-6-1910**

**1/142/1:** మీరు నాకు సమాధానము కొరకు ఇచ్చిన ప్రశ్న అసహజమైనది. నూతన నిర్మాణ సూత్ర విషయములను గ్రహించు విధానమును, వాటిమీద మీకు ఇవ్వబడిన అభిప్రాయములను, వాటిని అవగాహన చేసుకొనుటకు జ్ఞప్తికి తెచ్చుకొనండి. మీ ఆలోచనల కనుగుణముగా మీ సంస్కారమును పెంపొందించునవిగా ఉండి మీ ధారణను పెంచునవిగా నున్నవి. మీ భావములను వినుటకు నాకు ఆనందముగా నున్నది. నా మొదటి భావమును గ్రహించిన తరువాత మీరు (సాధకులు) ఆలోచనలను పొడిగించుట మీరు ఉన్న ఆధ్యాత్మిక స్థాయినుండి మెరుగైన ఆధ్యాత్మిక స్థాయికి చేరి, వారు (సాధకులు- దేహమనే లిమిట్ గలవారు) వారికి గల అన్ని రకముల ఆలోచనలు ఒక చోటకి చేర్చగలరు. అది ఎట్లాంటిదంటే అన్ని నాడుల క్రియావిధానములు, కదలికలు ఒక చోట చేరటము కేంద్రీకరించబడటం, సంపర్కమవటం లాంటిది (మెదడువద్ద). నేను గతములో చెప్పినట్లుగా ఒక పేషంట్‌కు అందరూ కలిసి ట్రీట్‌మెంట్ చేయుటము.

**1/143/2:** నిర్మాణ సూత్రముల భావములను సాధనద్వారా కేంద్రీకరించటము, మీ భావములను వాటి భావములకు సమన్వయపరచి ఉపయోగించుకొని మీ సామాన్యదృష్టికి వచ్చే దృశ్యముల సహాయముతో ఉన్నత స్థాయికి చేరవచ్చును. ఒక విషయమును అనేక సవాలక్ష విషయములుగా, అభినందనీయముగా చేసి వాటికి అనేక వైరుధ్యములను ఏర్పరచి వాటి ప్రకాశములను మరింత ప్రకాశించునట్లు చేసి, 'ఆవిధముగా చేసినవారు ఎవరు'

అనేటట్లుగా చేసి అవి సామాన్యమైనవికాదు అని, అవి సామాన్య మానవ దృష్టికి దృశ్యమానములు కావు అనేలాగున చేసి వాటిని ఒక చోట కేంద్రీకరించవచ్చును.

**1/144/3:** అదేవిధముగా ప్రస్తుతము మీకు మీడియమ్‌తో చేయించుచున్నట్లుగా నిరంతర క్రమవిధానము విశ్లేషణ ద్వారా చేయవచ్చును.

**2/144/4:** నేను ఇప్పుడు అందరి ఉపయోగార్థము చెప్పుచున్నాను. ఎవరయినా 'యాస్ట్రల్ విజన్' కావలయునని కోరుకున్నట్లయితే, అతను సున్నితమైన నిర్మాణసూత్రములను ఒక విషయమును తదేకధ్యానము లేక ఏకచింతన చేసిన ఆ విషయ సహాయముతో దృశ్యములు దృష్టికి వచ్చును. ఆ విషయము మీద చేయు ధారణ ద్వారా వచ్చు భావములు అతనిని ఆ దృశ్యములను దర్శించు స్థితికి ఎదుగునట్లు చేయును.

**1/145/5:** ఒక విషయమును బుద్ధి కుశలతతో ఉపయోగించి గమనించిన అక్షిపటలము (రెటీనా) సంబంధించిన దృశ్యనాడి ఏ సందర్భములో దృశ్యములను దృష్టికి వచ్చునట్లు చేసినదో, అదేవిధానమును అమలుచేయుచూ నీవు ఆ స్థాయికి అభివృద్ధి చెందవలసినది. అది ఏమిటో నీకు అవగాహనకు వస్తుంది.

**2/145/6:** ఈ సూచనలు ఇప్పుడు వర్తించవు. ఎందుకంటే ఒకరికి తీరిక ఉండి సున్నిత ఉద్దేశ్యముల మీద ఉన్నతి కొరకు పని చేసినట్లయితే అతను పొందగలడు, అట్లు కానట్లయితే నూతన నిర్మాణ సూత్రములను అనుసరించినంత మాత్రముననే ఆ సున్నిత ఉద్దేశ్యములు అతని కోరిక మేరకే లభ్యపడగలవు.

(అనగా సాధారణముగా ఎంతో ప్రయత్నపూర్వకముగా లభ్యపడని అనేక విషయములు ఈ నూతన యోగ సూత్రముల నాచరించిన మీదట వాటంతటవే లభ్యపడగలవు).

ప్యూపిల్ SS 10-30 PM M

for master



# M.T.A. Letters
# Volum III
# Letter NO 20

కుంభకోణము **24-6-1910**

**1/145/1:** భోజనముగా- మీడియములందరూ వారి వారి ఆరోగ్యస్థితినిబట్టి వాడవలసిన విధానము:

**1/146/2:** ఆహారవిషయములలో ముఖ్యమైనవి, నవీనమైనవి, విశేషమయినవి సాధారణముగా తినేవి భోజన పదార్థములలో నెయ్యి, నేతితో చేసినవి అందరూ వాడవచ్చును. అలాంటి సమీకరణములతో చేసిన పదార్థమును మీ కడుపు తగినంతగా తీసుకోవాలి. ఆ సమీకరణ పదార్థములు పొట్ట వాటిని జీర్ణము చేసుకొనుటకు అనువైనవిగా, సుఖమునిచ్చేవిగా ఉండాలి. అనారోగ్యము రాకుండా సమతుల్యత పాటించాలి. ఎవరూ కూడా చద్ది అన్నము తినుటకు, కాఫీ, టీలు తాగుటకు అభ్యంతరము పెట్టరాదు, అంగీకరించబడ్డది. ఉదయాన్నే సద్ది అన్నము తినటము కష్టము అయిన కాఫీ తీసుకోవటం అలవాటు చేసుకొనవలసినది. ఇది కూడా కొంతమందికి అనుకూలముకాదు. అలాంటివారు స్నానము చేసి, ఆచమనీయం అయిన తరువాత నోటి నిండా నీటిని తీసుకొని మ్రింగవలసినది. ఇది మీ శరీరములోని రోగములను ఆమూలాగ్రము నాశనము చేస్తుంది. దప్పిక తీరుస్తుంది. పొగాకు తీసుకొనుటవలన శరీరములోని మనకు సంబంధము కాని (ఖీశీతీవఱఅ్రుఅ) పదార్థములను తొలగించి శరీరమును శుద్ధి చేసి మనస్సుకు తటాలున అంతర్ జ్ఞానమును అందించి రక్తశుద్ధిని చేయును. అందువలన దీనిని మీకిష్టమైనచో అనుసరించవచ్చును. ఇందులో ఏ ఒక్కటీ కూడా మీకు ఇష్టముకాని యెడల ఈ విషయములు వదిలివేయవచ్చును.

**1/148/3:** తరువాత సూచనలు కొనసాగించబడును, అనగా తరువాత నా పిలుపులో.

ఫ్యూపిల్ SS | మొదటి విషయము

for master | 1st subject

**10-35** A.M

**2/148/4:** మీడియమ్‌ల యోగ్యత గురించి:

ఈ నూతన నిర్మాణ సూత్రములను అనుసరించువారిలో ప్రాపంచిక, అవసర విషయమై చేయు అతి తక్కువస్థాయిగల నిర్మాణ సూత్రములను అనుసరించు వారైనను, ప్రధానమైన, ఒకేదానికి సంబంధించిన నిర్మాణ సూత్రములద్వారా ఆ ఒకటిని చేరు ప్రయత్నములో అతి సున్నిత నూతన నిర్మాణ సూత్రములను ఉపయోగించు వారు లక్ష్యస్థితి కొరకై ప్రయత్నము చేయువారే కానీ ఎవ్వరినీ తక్కువగా చూడరాదు. వారు అందరూ మన సాధనా సిద్ధాంతములననుసరించి ప్రశంసనీయులే. ఇతరులను పరీక్షించు నిమిత్తం ముందుకు పోవుటకు అతని సున్నితమైన, మృదువైన స్థితులు అనుమానము లేకుండా సత్యము సూచించును. చూడబడని మిగిలిన భాగములో దాగి ఉన్న అణచి ఉంచిన విషయములు వారి సాధనలో ముందుకు సాగనివ్వవు.

**1/149/5:** ఇతరులను ఏడిపించుట, ఎగతాళి చేయుట, స్వార్థముతో మాట్లాడుట, ఇతరులను మర్యాదలేని పనులు చేయువారిగా చూచుట లాంటి విషయములలో ప్రత్యేక స్వభావులకు ఈ నూతన సూత్రములు సహకరించవు.

**2/149/6:** పై విధముగా మాట్లాడు విషయమును ఒకవేళ మీ గురువు అతనంతట అతను వాటి గురించి అవి సహజమే అనినా, దయతో



అతనిని అనుగ్రహించినా అవి అద్భుతముగా పనిచేయుట అసహజము. అది జరుగదు. వేరే కారణముల వలన అది అట్లు జరిగినను అది సరయైన విధముకాదు. ఆవిధముగా మాట్లాడుట ప్రాముఖ్యము లేని విషయముగా తీసుకొనవలయును.

**1/150-6:** బాధ్యతలలోని భావార్థమును తెలుపు కారణములను ఉపయోగించుకొనుటకు అమితప్రేమతో ఎక్కువగా ఇష్టపడుట గురించి, హెచ్చరికలు చేయుట గురించి, మెళకువలు చెప్పుట గురించి, ఆశించని వాటి గురించి, ఆలోచించలేని వాటి గురించి, గురుత్వములేని వాటి గురించి, భద్రత లేని వాటి గురించి, కాదనుకునే కొన్ని విషయముల గురించి, తప్పనిసరిగా తృప్తి చెందవలసిన వాటి గురించి, కొన్ని సందర్భములలో ప్రోత్సాహపరచ వలసిన వాటి గురించి, కొన్ని విషయములలో గతములో, రాబోవు కాలములోగల విశ్వసించదగిన కర్మ గురించి, ప్రధాన భావములను గ్రహించునట్లు చేయుట గురించి, దైవసంబంధ భావజాలముతో జొరబడలేని కఠిన విషయముల గురించి, నిరాకరించి సలహాలు చెప్పకుండా ఉండవచ్చునుకానీ ఎవరి సొంత ఇండివిడ్యువల్ హయ్యర్ (×)తో భావ ప్రసార విధానము ద్వారా పైవాటిని అన్నింటిని పొందవచ్చును.

**1/150/7:** మనస్సు చెడిపోకుండా మెళకువగా ఉండి సొసైటీలో అభివృద్ధి చెందుటకు, ఉత్సాహపరచుటకు ఆశ్చర్యకరమైన అద్భుతములు, దృగ్గోచర అద్భుతములు, మానసిక భావములతో ఏర్పడు శారీరములో జరుగు అద్భుతములు, ప్రజాభిప్రాయముల ప్రకారము ఊహించరాని యాస్ట్రల్ ప్లేన్ వర్కింగ్స్, సొసైటీలోని భావముల నిజస్థితిని వ్యాప్తి చెందునట్లు చేయుటను, మిగిలిన వారి అభిప్రాయములతో పాలు పంచుకొనుటకు, ముందుగా భావన చేసిన విషయములు చెదరకుండా అట్టిపెట్టుకొని చెప్పుకోదగ్గ ఫలితములను, అద్భుతములను, భావముల

కనుగుణముగా ఫలములను ఆరోపించుట వారి నమ్మకముమీద ఆధారపడి ఉండును. వారి భావములకనుగుణముగా అలాంటి పరిష్కారములను ఈ యోగ భావములను అనుసరించుట ద్వారా bõ+<Šà‡qT. , e“ •j à‡T white goots. (తెల్లటి ఆవరణ కలిగిన విదేశీలు దైవీయ ఆత్మావరణలు) భావములను వారి అధికార దుర్వినియోగమును ఎదుర్కొనుటకు ఇవ్వబడిన నిర్మాణ సూత్రములు నూతన యోగమున ఏర్పరచబడినవి. ఇవి అన్నియు మీ మీడియములకు అనుభవ సిద్ధముగా వారి పిలుపునకు అందియుండగా వారు ఆ నిర్మాణ సూత్రములను అనుసరించుచూ ఆచరణ యోగ్యము కొరకు ప్రయత్నించవలసి యున్నది. ఈ నిర్మాణ సూత్రములు వారి అభివృద్ధిని ముందుకు పోవునట్లు చేయుచూ ఈ సొసైటీకి వాటి ప్రభావ ఫలితమును చేకూర్చవలసి యున్నది.

**1/152/8:** శిష్యులు వారంతటవారుగా అన్నింటికంటే గొప్పదైన అత్యున్నత స్థితి‿ Zenith)ని చేరవలయుననే తలంపుతో పవిత్రమైన భావములతో ఉన్నవారి కొరకు ఇతరులు ఎవరూ ఊహించలేని విధముగా ఉపాధ్యాయులవారు (C.V.Vగారు) నూతన కొలతల ప్రమాణములతో, నాగరీకమైన నూతన భావములతో ముందుకు సాగుచున్నారు. ఈ నిర్మాణ సూత్ర క్రియావిధానములు దివ్యమైనవి, తృప్తినివ్వగలవి. జాగ్రత్తతో మీడియమ్స్ వీటిని అనుసరించిన బరువైనభావములను బయటకు నెట్టివేయును. ఇతరమార్గములలో మాదిరిగా కాకుండా పరహితార్ధం ఈ లైన్‌ను రూపొందించుట నాకు చాలా సంతోషము. ఇవి అట్టి పనికి సాధకులకు తగినవిగా ఉన్నవి. ఈ విధానము వ్యర్థముకాదు. ఎందుకంటే మీడియమ్‌ల తీరు, వైఖరి వారి ఉద్దేశ్యము వాటిని అందుకొనుటకు వారి మనోభావముల ద్వారా స్వభావమును తీర్చిదిద్దుటకు, నిస్వార్థసేవకు తనలోని స్వకీయ (×) ప్రభావ ఫలితాలే కారణము. ఈ సాధనలో వారు పొందు స్మృతి లేనట్టి (unconscines) స్థితి వారి మేధావితనమును



పెంపొందించుననుట ప్రజలకు ఆశ్చర్యమును కలుగజేయును. అలాంటి సున్నితమైన, మృదువైన విధానములు, జాగ్రత్తలు, నిర్మాణ సూత్రములు గత కర్మలవలన ఏర్పడిన నయముకాని (chronic) దీర్ఘకాలిక జబ్బులకు ఔషధము సాధించుట, బాధలను, బాధల కారణములను కొట్టుకొని పోవునట్లుగా ఈ నూతన నిర్మాణ సూత్రముల సాధన సమకూర్చును. ఈ నిర్మాణ సూత్ర కారణములవల్లనే మీరందరూ ఈ ఫలితములను పొందుచున్నామని, ఇలాంటి సున్నిత ఉద్దేశ్యములు ఊహింపని విధముగా ఫలితములను, ఉపశమనమును ఇచ్చుచున్నవని నమ్మి, తరతరాలుగా మీకు గల అపోహలను పోగొట్టుకొని, ఈ సొసైటీ ఫోర్స్ వల్లనే ఆ మీడియములు చేయు అద్భుతములు ప్రజల ఉద్దేశ్యమును తృప్తిపరచునవిగా, రాబోవు కాలములో వచ్చు కర్మల నివారణ **one** యొక్క నిర్మాణ సూత్రముల వల్లనే. ఇది అట్టి నిజములను చేకూర్చు ఔషధము.

మీరు ఇంకను జతపరచు సూత్రములు ఇక్కడ హాజరు అయినవారికి ముందుగా రాబోవు పరిస్థితులను చూపి, వాటి నివారణ మార్గములను తెలిపి నమ్మకము కలిగించును. వారు ఈ నమ్మదగిన భావ మూలములు వీటికి ఆధారమైవి. గంగానది మూలము దానికి ఎగువన హిమాలయములలో నున్న విధముగా ఒక సమస్య యొక్క నిజమయిన మూలములు కనిపించకుండా అంతరమున ఉన్నవి. అలాంటి మూల భావములను పరిష్కరించుటకు, వాటిని నెంబర్లవారీగా ఒక్కొక్క దాని విలువను తెలుసుకొని ప్రజల భావములను కూడా గమనించి వారికి కూడా తృప్తికలుగునట్లుగా ఎక్కువ కాలము మనగల విధముగా, సాధకుల పవిత్ర శరీరములకు ఇబ్బంది కలుగకుండా, చివరగా భూమిమీదగల పురోహిత ధర్మ బ్రాహ్మణులకంటే భిన్నమైన దుర్బుద్ధిగల అశరీర హీన వ్యాపార దైవీయ శక్తులకు కూడా ఇబ్బంది కలుగకుండా ఈ నిర్మాణ

సూత్రములు పనిచేయును. (Tuppins (పైసా కు కక్కుర్తి పడే మీ పాటలు).

**1/155/9:** ఇవి నెమ్మదిగా ఫలితములనిస్తవి అని అనుకోవద్దు. ఇప్పటికిప్పుడే నివృత్తి పరిహారమును చూపును.

subject-2 **24-6-1910**

రెండవ విషయము

subject = కండ్లకు కనబడని విషయము.

**2/155/10:** బ్రాహ్మణులు- ఎక్కడినుండి పురోగతి పొందినారు అంటే గంగ నుండి. పవిత్ర గంగ నుండి:

(దివ్యస్థితిని చూపునప్పుడు ప్రతిసారి ఆ మాట లేక అక్షరము క్రింద = ఈ విధముగా మూడు గీతలు రాసినారు. ఇక్కడ గంగ అను మాటకు కూడా మూడు గీతలు ఉంచినారు. అందువలన వారు గంగ అనగా స్థూలముగాగల గంగానది అని కాకుండా పవిత్ర గంగా పాతము-ప్రాణధార అని అర్థము చేసుకున్న బ్రాహ్మణులు గాయత్రీ జపము ద్వారా పవిత్ర ప్రాణధారను ఆశ్వాదించి ఉన్నత స్థితికి వచ్చినారని అర్థము చేసుకొనవలసి ఉన్నది).

(ఇక్కడ హిందీలో గంగాభారతి అని వ్రాసినారు. దీని క్రింద కూడా మూడు గీతలు గీసినారు. గంగ అనగా ఏమిటో పైన తెలుసుకున్నాము. భారతి అనగా సరస్వతి. ఇక్కడ గంగా- భారతి అనగా జ్ఞానమయ ప్రాణ ప్రవాహము అని అర్థము. అనగా బ్రాహ్మణులు జ్ఞానమయ ప్రాణమును ఉపాసన చేయుటవలన ఆధ్యాత్మిక ఉన్నతిని పొందినారు అని అర్థము. అందువలననే దుర్బుద్ధిగల దైవీయములకంటే పురోహితము, పురజనుల హితముకోరు బ్రాహ్మణులు గొప్ప వారని పైన చెప్పుట జరిగినది).

ఫ్యూపిల్ **SS**

**for master**



# Symbols - Explanation

. . . . గతసంచిక ( **2014-3)** తరువాయి

## circle - సర్కిల్

సర్కిల్ : ఒకచోట మొదలైన లైన్ లోని పాయింట్ యొక్క గమనము అదే పాయింట్‌ను రెండవ వైపు కలియుట, దాని కేంద్రము నుండి పరిధికి చేరు లైన్‌ల కొలతల పరిమాణము సమముగ నుండిన అది స్పేస్ లో ఆక్రమించిన స్థలముగల ఆకృతిని సర్కిల్ అనబడును.

**Diameter :** ఆ సర్కిల్ లో కేద్రము గుండా పరిధి నుండి పరిధికి చేరు లైన్ ను డయామీటర్ అంటరు. ఈ డయామీటర్ యొక్క మధ్య బిందువును కేంద్రము అంటారు.



ఒక సర్కిల్ లోని కేంద్ర స్థానమున ఆ జీవ స్థితి యొక్క ఇండివిడ్యువల్ మాత్రమే ఉండుటకు అవకాశము కలదు. అది రూపు దిద్దుకొనిన అస్థిత్వము కాని లేక రూపు దిద్దుకొనని అస్థిత్వము కాని ఇండివిడ్యువల్ అస్థిత్వమే అయి ఉండవలయును. పరిధి నుండి కేంద్రము గుండా పోవు లైన్ ఖచ్చితముగ ఇండివిడ్యువల్ అస్థిత్వ స్థితులే అయి ఉంటవి. అనగా డయామీటర్ గా ఉన్న లైన్ ఏర్పడవలయునన్న ఆ పరిధి లోని చలనము గల ఇండివిడ్యువల్ అస్థిత్వములను కూడ గట్టుకొని ఒక డయామీటర్ అయినది. ఈ విధముగ కూడ గట్టగల ఫోర్స్ ఏమిటి? అది ఎట్లా పని చేస్తుంది?

ఒక సర్కిల్ మీద ఒక టాంజెన్షియల్ ఫోర్స్ పని చేయుట అనగా ఒక ఫోర్స్ ఆ సర్కిల్‌ను దాని పరిధి మీద ఉన్న ఒక బిందు స్థితిని టచ్ చేస్తూ పోవుట. ఆ విధముగ పనిచేయుట వలన ఆ బిందువు వద్ద ఒక సమ కోణము

ఏర్పడి ఆ సమకోణ రేఖల పొడిగింపులు పరిధి లో రెండు చోట్ల ఖండించును. ఆ ఖండించబడిన బిందువులను కలుపుతూ ఉన్న రేఖ ఒక డయామీటర్ అగును.




మన ఫిజికల్ మాస్టర్ గారు మన హయ్యర్ లెవెల్స్ నుండి ప్రాణ శక్తిని తన హయ్యర్ ఆవరణలలోనికి గ్రహించి అక్కడినుండి మన లోవర్ లెవెల్ ఆవరణ లోని రూప స్థితికి గల శీర్షభాగము నకు హారిజాంటల్‌గా అందించును. మొదటగా అది మన ఆవరణను టాంజెన్షియల్‌గా టచ్ చేయును. ఆ ఫోర్స్ ద్వారా వచ్చు అస్థిత్వ సమూహము సాధకుని హయ్యర్ లెవెల్ లోని అస్థిత్వములు అగుట, అవి ముతక లెవెల్స్ లోని స్థితుల కంటే మలిన రహిత మైనవి అగుట వలన అలాంటి మలిన రహిత అస్థిత్వ ములు క్రింది లెవెల్ లోనికి చొప్పించుట జరుగును. ఆ చొప్పింపబడిన అస్థిత్వములు క్రమముగా బొమ్మలో చూపిన సమకోణ ఆవరణ లోనికి వచ్చుట, అక్కడ అవి కండెన్స్ అగుట వలన అవి రూప రహిత స్థితి నుండి ఒక రూప స్థితి గల డయామీటర్‌గా ఏర్పడును. దీనివలన కేంద్రము స్థిరపడును. ఈ రెండు కార్యక్రమములు ఈ క్రింది విధముగా జరుగును.

అరూప స్థితిగా కార్యక్రమములను నడుపుచున్న ఆవరణలో కండెన్స్ అయిన భాగము, కండెన్స్ కాని భాగము అనునవి ఉండును. కండెన్స్ కాని వాటిని కండెన్స్ అగునట్లుగా శుక్ర గ్రహము చేయును.

ఆ విధముగ కండెన్స్ అయిన వాటిని కేంద్రము వైపునకు నెట్టు బాధ్యత శని గ్రహము చేపట్టును.

పైన చెప్పిన రెండు గ్రహముల యాక్టివిటీ వలన, ఆ రూప స్థితి



యొక్క ఈధరిక్ బాడి తన ఉత్తర దక్షిణ ధృవములను కలుపు యాక్సిస్ చుట్టూ తిరుగుట వలన ఆ రూప స్థితికి ఒక డయామీటరు ఏర్పడును.

**+** ఫార్మేషన్ : మనము పైన చెప్పుకున్న డయామీటర్ అనే హారిజాంటల్ లైన్ లోను, వర్టికల్ యాక్సిస్ లోను ఆ రూ స్థితికి సంబంధించిన ఇండివిడ్యువల్ అస్థిత్వ సముదాయము మెండుగా ఉన్నవని చెప్పుకున్నాము. శని గ్రహము వాటిని కేంద్రము వైపునకు వేగవంతముగా నెట్టుట వలన కేంద్రము దగ్గరగా వాటి సాంద్రత పెచ్చుగా ఉండును. అందువలన కేంద్రము వద్ద వాటి తీక్షణత వలన అక్కడ ఒక **+** గుర్తు ఉన్నట్లుగా కనబడును. ఈ విధముగ ఒక జీవి యొక్క సిస్టమ్ లో స్థూలము నుండి హయ్యర్ వరకు గల అన్ని రూప స్థితిలలో + ఫారమ్ అవ వలసి ఉన్నది. మెమోరియా లెవెల్ నుండి వచ్చు ప్రాణ శక్తిని ఫిజికల్ మాస్టర్ గ్రహించి పైవిధముగ అందించుట వలన ఈ ప్లస్ ఫార్మేషన్ రూప స్థితి కేంద్రమున ఏర్పడుచున్నది. ఇది మన యోగ విధానము ద్వారా మాత్రమే జరుగును.

ఈ ప్రక్రియ అనంత కాలము నుండి జీవులను పరిణతి చెందించు గ్రహములు ఇచ్చు ఆధ్యాత్మిక పరిణామ క్రమములో ఇప్పటి వరకు 16 + లు మాత్రమే ఏర్పడినవి. స్వప్రయత్నమున రూప స్థితి విశ్వావరణ లోని అతి సూక్ష్మ ద్రవ్యరాశిని గ్రహించి దానిని ఓజస్సుగా మార్చి రూప స్థతిలోని కేంద్రము వద్ద + లుగా ఏర్పడునట్లు చేయుట చాల కష్టతరమయినది. ఎన్నో కల్పములు గడచినను ఇప్పటి వరకు 16 + లు మాత్రమే ఏర్పడినవి. ప్రస్తుతము 16 వ + గల (16వ+ వరకు ఎదిగిన) కుండలిని రూపము తీసుకొని పరిణామము చెందుచున్నది.

ఈ 16 +లు కూడా ప్రస్తుత విశ్వావరణలోని గుడ్ కు సబంధించిన ద్రవ్య రాశి మాత్రమే. ఇక్కడ ఒకరి ద్వారా ఇంకొకరికి ప్రాణ శక్తిని అందివ్వ వలయుననిన ఇప్పటివరకు జీవకోటి ఎదిగిన స్థితికంటే ఎక్కువ స్థాయిలో ఉన్న వారు మాత్రమే ప్రాణమును తమ ద్వారా అందించ గలరు. అట్టివారు ఇప్పటివరకు ఎక్కడో ఒకరుగ ఉండుచున్నారు. వారు మాత్రమే ఈ ప్రక్రియను

చేసి లోక ప్రసిద్ధి పొందుచున్నారు. విశ్వ పరిణామ క్రమములో ముందుగా ఎదిగిన వారు విశ్వావరణ నుండి ప్రాణ శక్తిని గ్రహించి ఇతరులకు అందించుట జరుగుచున్నది. ఆవిధముగ చేయవలయునన్న ఈ సృష్టికి మూలమయిన అందరిని సమానముగ ప్రేమించు తత్వము వారికుండవలయును.

అట్లు గాక మన యోగమున ఉత్తీర్ణులయిన వారు ఎవరి ఇండివిడ్యువల్ సోర్స్ నుండి వారి స్వంత ప్రాణాను వారికి అందించుట అనే ప్రక్రియను చేపట్టగలరు. దానివలన వారి సోర్స్ లో గల స్వస్థత చేకూర్చు తనము వారికి అంది అది విశ్వ ప్రాణ శక్తి కంటే ఎన్నో రెట్లు స్వస్థత చేకూర్చు తనము కలిగి వారికి ఆయురారోగ్యములు కలుగుట మనము చూచుచున్నాము.

విశ్వ పరిణామ క్రమములో ఒక జీవిలో ఏర్పడ్డ + లు వారి రూప స్థితులకు గ్రహముల ద్వారా వచ్చినది. ఇండివిడ్యువల్ యొక్క మెమోరియా నుండి వచ్చిన, ట్రూత్ కు సంబంధించిన మహాశూన్య ద్రవ్యరాశి కాదు. అది విశ్వావరణ నుండి గ్రహించిన ప్రాణశక్తి ద్వారా ఏర్పడినవి. అందువలన ఈ 16 +ల ద్రవ్యరాశి మరి కొంత విచ్ఛిన్నము చేయదగినదిగానే ఉన్నది.

మన యోగము ద్వారా ఏర్పడిన + గతములో ఏర్పడ్డ +యొక్క ద్రవ్యరాశిమీద, ఆ ఆవరణలో ఉన్న ఇతర ద్రవ్య రాశిమీద ఏ విధముగ పని చేయునో ఈ క్రింది నామము ద్వారా తెలియును.

**To minus plus of binding out the solvedoes.**

**minus** = టాంజెంట్ గా పని చేసే ఫోర్స్‌ను మైనస్ గుర్తు తో సూచిస్తారు.

**To minus** = ఒక రూప స్తితి పై టాంజెంట్‌గా పని చేసే దాని వరకు

ఒక రూప ఆవరణ పరిధి పైన టాంజెంట్ గా ఒక ఫోర్స్ పని చేసి నట్లయిన అది ఒక లంబ కోణమును చేయుచూ డయామీటరు అంచులను తాకును. ఆ ఆవరణలో గల అన్ని స్వకీయ అస్థిత్వములను డయామీటరు మీదకు చేర్చును. ఆతరువాత ఆ డయామీటరు ఉన్న కేంద్రము వద్ద ఒక + ఫారమ్ అగును ఆవిధముగా ఏర్పడిన + తన ఆకర్షణ వికర్షణలతో అక్కడ



ఉన్న అస్థిత్వములకు గల అనుసంధానములను విడగొట్టును. విడగొట్ట బడ్డ అస్థిత్వములలో స్వకీయము కాని వాటిని తన ఆవరణ నుండి బయటకు నెట్టి వేయును. ఈ నామమును చేయుట వలన పైన చెప్పిన ప్రక్రియ అంతా జరుగును. అనగా గత పరిణామ క్రమములో ఏర్పడిన విశ్వమునకు సంబంధించిన ద్రవ్యరాశి సముదాయములో ఉన్న వాటిని ఈ యోగము ద్వారా ఏర్పడిన + ప్రక్షాళన చేయును. ప్రతి రూప స్థితిలో గల కేంద్రమందు స్వకీయ ద్రవ్యరాశితో +ను ఏర్పాటు చేయుట వలన ఆ + తన స్వకీయ అమృత ద్రవ్యరాశిని కేంద్రమున చేర్చి ఆ రూపావరణ మీద అధికారమును చేయగల స్థాయికి వచ్చునట్లు చేయును.

ఈ యోగ సాధకునికి ఫిజికల్ మాస్టర్ గారినుండి వచ్చు హారిజాంటల్ ఫోర్స్ ఒక్క టాంజెన్షియల్ గనే పని చేయును అని అనుటకు వీలు లేదు. అది సాధకుని రూప స్థితిని చొచ్చుకొని పోవును. అది పరిధి ఒక అంచునుండి ఇంకొక అంచు వరకు తొలచుకొనుచూ పోవును. అప్పుడు అది ఒక సెగ్మెంట్ ను ఏర్పరచును. సెగ్మెంట్ లో ఫిజికల్ మాస్టరు నుండి వచ్చు మెమోరియా ఫోర్స్ ఏవిధముగ పని చేయునో గమనించుదము.

**Segment :**




ఫిజికల్ మాస్టరుగారి నుండి వచ్చు ప్రాణా వర్టికల్‌గనే రావలసిన పని లేదు. అది ఇండివిడ్యువల్ యొక్క జీవ రూపావరణలోనికి యాంగ్యులర్ గా కూడా రావచ్చును. ఆ విధముగ వచ్చిన ప్రాణ ఆవరణ పరిధిని తొలచు కొనుచూ పోయినందువలన A, C వద్ద కట్ చేయుట వలన AC అనే లైన్ ఆ జీవావరణ ఇండివిడ్యువల్ కు సంబంధించిన అస్థిత్వ సముదాయము

అయి ఉన్నది. ఈ లైన్ అంచులు అయిన A, C లను దాని కేంద్రమునకు కలుపుట వలన OAC అను ఆవరణ ఏర్పడినది. ఆ ఆవరణను ఒక సెక్టర్ అంటారు. ఆ సెక్టర్ లోని ACని మరియు OA, OCలను లైన్స్ అంటారు. ఈ లైన్స్ అనేవి స్వకీయ అస్థిత్వములతో ఏర్పడినటువంటివి. అనగా ఆ రూప స్థితి యొక్క మొదలు అయిన మెమోరియా నుండి వచ్చిన ఫోర్స్ ద్వారా ఏర్పడినవి. అందువలన వాటిని లైన్స్ అంటాము. ఈ లైన్ ఏర్పడితే ఏమిటి. అవి ఏర్పడినట్లు మనకు తెలుస్తుందా? అవి ఏర్పడినట్లు తెలుస్తుంది. ఆ ఏర్పడిన లైన్లు సాధన సమయమున మన అంతర్ దృష్టికి తెలుస్తుంది.

ఆ విధముగ ఏర్పడిన లైన్లు ఏమి చేస్తాయి. వీటి గురించి మూన్ రెగ్యులేషన్ లో **428**వ నేమ్ లో ఇవ్వబడినది.

428. Pendulum patent declination borings vertical voice connections earth horizontal horn runnings hoist all constitution column of method mental physical fixed fundamental further route borings Direct dynamo lines of throws.

ఒక ఇండివిడ్యువల్ యొక్క నమూనా గా ఉండి వ్రేలాడబడుచున్న ఆవరణ లొ దాని హయ్యర్ లెవెల్ నుండి క్రింది లెవెల్ కు దిగి వచ్చు వర్టికల్ ఫోర్స్ యొక్క వక్ర గతి (ప్రక్కదోవలు పట్టు) మార్గములను, భూమి నుండి హారిజాంటల్ గా వచ్చు ధ్వని సంబంధ యిమిడికలను, విశ్వ ఆవరణ నుండి వచ్చు మానసిక రీతిని, సిస్టమ్ లోని ప్రధాన భాగము తొలచు విధానములు, మరియు ఈ లైన్స్ వలన ఏర్పడిన అయస్కాంత శక్తి సరియైన మార్గములో వాటిని లేకుండా చేయుటకు బయటకు నెట్టును. అనగా ఆ లైన్స్ పరిధిగా గల ఆవరణను మలిన రహితము చేయును.

అనగా లైన్ లు స్వకీయ అస్థిత్వములతో ఏర్పడును. వాటికి పైన చెప్పిన విధముగా ఆవరణను పరిశుద్ధము చేయు తనము ఉన్నది.

ఒక సిస్టమ్ లో సింబల్స్‌ను మాస్టరుగారు ఏర్పరచి వాటిని ఏవిధముగ వాడుకొనుచున్నది మనకు అర్ధమగుచున్నది.

మిగతా . . . . మా రాబోవు సంచికలో



# గ్రంధ పరిచయము

## మాఅమ్మగారు

శ్రీప్రభాకర దంపతుల జన్మదిన కానుకగా వెలువరిస్తున్న పారిజాత కుసుమాంజలి.

ప్రధమముద్రణ 7-2- 14 వెల 125 రూ

ఈగ్రంధములో శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రి సతీమణీ మాతృశ్రీ మహలక్ష్మమ్మ గారిగురించి వారిశిష్యులు అలాగె వారిబంధువులు, సోదరులు, వారికుమారులు కుమార్తెలు, వ్రాసిన ప్రసంగములుకలవు. మొత్తం 214 పేజీలలో కలదు. 29- పీఠికలుగా కలదు.

అందులో మొదటిది శ్రీ పాద హృదయ పీఠిక శ్రీవేటూరిప్రభాకర శాస్త్రి **<u>గారు వ్రాసియున్నారు</u> శ్రీవారి పాదములను దర్శించుకొనుటకు, హృదయంలో నెలకొల్పటానికి ఒక పీఠిక ఉంటే బాగుంటుంది అని అనుకొని,ఈగ్రంధమే సద్గురుపీఠంగా విలసిల్లుతుంది అనివ్రాసియున్నారు.**

**జీవుడు-ఈశ్వరుడు**

**7-4-1947 సాయంత్రము శ్రీశాస్త్రి గారి ప్రసంగసారాంశము.వీరు యోగంలో చేరిన 10 సంవత్సరాలకుగాని శ్రీసి.వి.వి గారే ఆరిజన్ అని వీరు గుర్తించినట్లు వీరనియున్నారు.**

**మాష్టరుగారంటే ఏమిటి?ఆనామస్మరణతో ఇట్లా ఏక్షన్ జరగటానికి గలకారణమేమిటి? అనే ప్రశ్నకు వారిచ్చినజవాబు ఆది లోని ఆటమ్ డవలప్ అయి మానవ వర్గంలో మాష్టరుగా వచ్చిరి. ఎవ్వరైనా బ్రహ్మమును చూచానంటే వాడు ఈబ్రహ్మముగా మారితెగాని అది నిశ్చయముగాదు. థియసాఫికల్ సొసైటీలొ రెండు విధాలుగా ప్రకృతిగా, పురుషుడుగా, వర్క్ చెస్తుంటే అది రియలైజెషన్‌కు వీలుకాదని రెండు ఒకటి కావలని గుర్తించారు. మిగతా విషయాల కొరకు పేజి నం॥ 2నుండి 4 వరకు చదవాలి.**

## యోగ మదరు-శ్రీమతి చాగంటి కల్పవల్లిగారు.

వీరు ఈవ్యాసంలో వారుఎలాయోగంలో చేరినది వారికి గురుదేవుని కృపవలన మదర్ వెంకమ్మ గారి దర్శనం ఎలాఅయినది సవివరంగా వివరించారు. వారి గురువుగారి పత్ని అమ్మగారు శ్రీమహలక్ష్మమ్మగారికి ఎలా సేవచేసి తరించినది చెప్పారు. నాకు1940మే26వతారిఖున ఈయోగమున గురుకృపచే ధ్యానము అలవడినది. శ్రీమతి అమ్మగారు దానికి తల్లియై సాకి దానికి కీలకము వహించి పెంచింది మహాతల్లి. నాకు1949లో గురువు దీవెనలవలన మదర్ గారి పరిచయం సంక్రమింపచేసినారు.

1980లోప్రసవవేదనతో నున్న వీరిఅమ్మాయికి విబూధి, జలముతో సుఖప్రసవము కావడము జరిగినది. గతంలో ఈమెకు డాక్టర్లు సిజేరియన్ చేయాలన్నారు.

1974ఫిబ్రవరిలోవీరు యాత్రకు బయలుదేరి కేదార్‌నాథ్ చేరడముఅక్కడ ఒక సన్నని స్ఫురద్రూపి పావుకోళ్ళతో ఆకులు ధరించి కనుపించడం వీరే సి.వి.వి గారుగా గుర్తించక ఏమి కావాలి అని ప్రశ్నించడము, అలాగే మీరు అడవులలో ఎలా ఉంటున్నారు అని అడగటం, దానికి వారు కట్టనిఇల్లు,వడకనిబట్ట,వండనిభోజనం అని బదులిచ్చి అడవిలోకి వెళ్ళారు. తరువాత వారే వీరికి బదరిలో శిష్యులతోదర్శనం ఇచ్చారు. ఇలా వారిస్మృతులను పంచుకొన్నారు.

<u>మదర్ గారు పెదనాన్న గారు కొన్ని జ్ఞాపకాలు చిన్న తమ్ముడు శంకరశాస్త్రి కుమార్తె వెన్నెలకంటి</u> మంజులమ్మ

ఆఇల్లు ఎప్పుడు గలగల లాడుతుండేది ప్రేయరుకోసం వచ్చినవారితో. ప్రభాకరశాస్త్రి గారు మజ్జిగ సేవించడం గురించి. మజ్జిగకూడ ఒకప్పుడు పుల్లగా, ఒకరోజు కమ్మగా, అతిపలుచగా, చిక్కగా, ఉప్పుతో, ఉప్పులేకుండా ఇలావుండేవి వారిఅలవాట్లు వారి అభిరుచికి తగినట్లుగా అమ్మగారు వారికి సమయానికి అందించేవారు.



## కన్నతల్లి - డాక్టరు వేటూరి ఆనందమూర్తి

అమ్మ పూర్వ రూపమని, నాన్న ఉత్తరరూపమని, సంతానం సంధి అని ఋషి వాక్యము.ఈ వ్యాసములో వీరు వీరి తల్లి, తండ్రి గురించి. వీరిరువురు వీరిపిల్లలను అపూర్వంగా చూచుకొనుట వివరించారు.

ఎవ్వడు ధర్మసక్తుడయి,యీశ్వరతత్పరుడై స్వయత్నముల్
గవ్వకు కూడమారవని కన్గొని యార్తుల రక్షణార్థులన్
నెవ్వగ మాన్పజేసి తననేర్పు నవిత్తమువెచ్చబెట్టు నో
యవ్వరణీయ వర్తనవకబ్బును వందును నిందు సౌఖ్యముల్.

వారికి అమ్మగారు చెప్పినవాక్యాలు ప్రార్థనలో, ట్రీట్ చేసేటప్పుడు మాష్టరుగారిని ధ్యానించి ఇలా అనుకొ "మాష్టరు సి.వి.వి నమస్కారం, ఓషన్ ఆఫ్ ప్రాణ, ఓషన్ ఆఫ్ విగర్, అండ్ ఓషన్ ఆఫ్ హెల్త్ నుండి ప్లెంటి ఆఫ్ ప్రాణ, ప్లెంటీ ఆఫ్ విగర్ అండ్ ప్లెంటీ ఆఫ్ హెల్త్ సప్లయి కావాలని నివేదించుకో అంతా సర్దుకుంటుంది. నాటినుంచి వారికి ఇదే ప్రార్థనగా అయినది.

<u>మా అమ్మగారు - శ్రీకొత్తారామకోటయ్యగారు.</u>

వీరు ప్ర.శా గారి అనుంగు శిష్యులు. వీరు అమ్మగారి గురించి 'ఆమె ప్రార్థనకుముందు 'నేను కుంభకోణం వెళ్ళుతున్నాను మీరెవ్వరు నన్ను పలకరించకండి' అంటూఉండేవారు. వారు ఇంకా మనము ఒకకుటుంబము లోని సభ్యులము. వేరుగా కనుపిస్తుంటాము చొక్కాలు మారినట్లు ఈశరీరం అప్పుడప్పుడు మారినా మనము ఎప్పుడు కలసి ఉంటాము. ఆమె శాస్త్రీగారు వేరన్న భావమెప్పుడు కల్గేదికాదు. మాష్టరుగారు వచ్చేటయము అయినది మీరందరుశుచిగా శుభ్రంగా ఆయనసన్నిధిలో కూర్చుండుటకు స్థిరముగా నుండండి అంటుండేవారు. కావలసిన వస్తువులు కావలసిన సమయములొ తగినమోతాదులో మాష్టరుగారి కృపవలన లభిస్తుండేవి. నిల్వ అనేప్రశ్నకుతావుండేదికాదు. బత్తాయితోట ఉన్నశిష్యుడు బస్తావండ్లతెచ్చిన వెంటనే

వారుయోగామిత్రులకు పంచెడివారు.శిష్యులు ఎవ్వరయిన రేపటికి ఉంచుకోండి అంటే వారు 'రేపటిపని మనపని కాదురా, అది మాష్టరుగారి పని' అని చెప్పేవారు. వారికి ఎప్పుడు మాష్టర్ నిష్టతప్ప వస్తునిష్ట ఉండేది కాడు. 'మాష్టరు గారి యోగ కార్యక్రమము నాలొ ఎక్సపర్మెంటుగా నడుస్తున్నది' అనేవారు.

ట్రీట్‌మెంటుకై వచ్చువారు కొందరుబాగ తీక్షణమైనవ్యాధితోవచ్చెడివారు. అట్టివారికిరిలీఫ్ కొరకు ఒకసారి అమ్మగారు శాస్త్రి గారిని అహ్వానించెడివారు. శివశక్తులుకలసినప్పుడే దివ్యముగానుంటుంది అనే వారు. అప్పుడు వచ్చెడివారి వ్యాధులు, భాధలుతొలగిపోయెడివి. అద్వితీయముగా ప్రార్ధనచేసినచో ఫుల్‌కప్ ప్రిన్‌సిపుల్ పనిచేసి శతశరవేగముగా రోగనివారణ కల్గును అనిచెప్పేవారు. అమ్మగారికి కృతజ్ఞతలతో, పాదాభివందనాలతో ముగిస్తాను.

3)తండ్రి నిత్యానందంగారి వాచిన కాళ్ళకు కుమారుడు విద్యారణ్యులు చూస్తే మరుక్షణంలో సన్నపడ్డాయి అదితండ్రి గారి యోగ గరిమ

4)నిత్యానందంగారి తుది క్షణాలు

5) వై.భుజంగరావు గారు రమణమహర్షి గారికి ట్రీట్‌మెంటు చేయటం డల్ గాఉంటే మాష్టరుగారు అన్నమాటలు నీకునేను డైరక్టుగా ఎనర్జి సప్లయి చేస్తుంటే, ఎందుకు నీవు కంగారుపడతావు, ఏమిభయంలేదు, ఉత్సాహంగా ఉండి నీపనులు చేసుకుంటుండు. ప్రేయరుశ్రద్ధగా చేసుకుంటున్నావుకదా అన్నమాటలు దైర్యాన్నిచ్చాయి అనివ్రాసకున్నారు.

**13.11.97**

ప్రేయరులో శరీరంలో ఏవోకొన్ని తేడాలుంటాయి, వాటిగురించి ఆలోచిస్తారెందుకు మాష్టరును ఏకాగ్రతతో ధ్యానిస్తే అవే సర్దుకుంటవి అన్నారు..



# ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు. సూర్యోదయం సమయములో ఉన్న తిధిని ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశులకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | | |
|---|---|---|---|
| First full moon & first new moon courses | chaitram | Sravanam | Margasiram |
| Second F.M &second N.M. | vaisakham | Bhadrapadam | Pushyam |
| Third F.M. & third .M. | Jestam | Aswvayujam | Magham |
| Fourth F.M. & fourth N.M. | Aashadam | Kartheekam | Phalgunam |

**8-9-2014** సోమవారం ధనిష్ట నక్షత్రం
**9-9-2014** మంగళవారం పౌర్ణమి - 2వ-ఫుల్ మూన్ కోర్స్
**14-9-2014** ఆదివారం అరుంధతి రెగ్యులేషన్స్
**24-9-2014** బుధవారం అమావాస్య - 2వ-న్యూ మూన్ కోర్స్
**05-10-2014** ఆదివారం ధనిష్ట నక్షత్రం
**08-10-2014** బుధవారం పౌర్ణమి - 3వ-ఫుల్ మూన్ కోర్స్
చంద్ర గ్రహణం-మ॥1-47 నుండి 4-25 వరకు
**12-10-2014** ఆదివారం అరుంధతి రెగ్యులేషన్స్
**23-10-2014** గురువారం అమావాస్య - 3వ-న్యూ మూన్ కోర్స్
సూర్యగ్రహణం- మ॥1-08 నుడి 3-15 వరకు
**01-11-2014** శనివారం ధనిష్ట నక్షత్రం
**06-11-2014** గురువారం పౌర్ణమి - 4వ-ఫుల్ మూన్ కోర్స్
**08-11-2014** శనివారం అరుంధతి రెగ్యులేషన్స్
**22-11-2014** శనివారం అమావాస్య - 4వ-న్యూ మూన్ కోర్స్